www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 27 నవంబర్ 2022
5

కబడ్డీ ఛాంపియన్‌గా ఉమెన్స్ కళాశాల జట్టు

ట్రోఫీ అందుకుంటున్న మహిళా జట్టు

కడప అర్బన్ : వైవీయూ క్రీడా మైదానంలో అంతర కళాశాలల కబడ్డీ స్త్రీ, పురుషుల పోటీలు శనివారం నిర్వహించారు. 320 మంది క్రీడాకారులు హాజరయ్యారు. 13 పురుషుల జట్టు, 8 స్త్రీల జట్లు పాల్గొన్నాయి. మహిళా విభాగంలో ఉమెన్స్ కళాశాల జట్టు ఛాంపి యన్‌గా నిలిచింది. ఒంటిగారి రామలక్షమ్మ జట్టు రూ.80వేలు విలువగల రోలింగ్ షీల్డ్, రూ.5వేలు నగదు బహుమతి పొందారు. పురుషుల విభాగంలో సిఎస్ఆర్, ఎస్ఆంˉఆర్ఎం జట్లు ప్రథమ స్థానంలోనిలిచి రూ.5వేలు నగదును గెలుచుకున్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామసుబ్బారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

సూక్ష్మసేద్యం @ 32 శాతమే

డ్రిప్‌ఇరిగేషన్ కంపెనీల్లో నిర్లిప్తత
19,668 రైతుల పేర్లు రిజిస్ట్రేషన్
3,396 దరఖాస్తులకు ఆమోదం

జిల్లాలో సూక్ష్మసేద్యం సాగు 32 శాతానికి చేరుకుంది. 2022 జులై నుంచి బిందుసేద్యం మందకొడిగా సాగుతోంది. మూడేళ్లు గా కేటాయింపులను నిలిపేయడంతో సూక్ష్మసేద్యం అటకెక్కిన సంగతి తెలిసిందే. ఫలితంగా జిల్లాలో వేలాది మంది రైతులు ప్రయివేటు కంపెనీలను ఆశ్రయించి లక్షలాది రూపాయలు నష్టపోవడం ఆందోళన కలిగించింది. పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తడంతో తప్పనిసరి పరిస్థితుల్లో స్పందించక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. జిల్లాలోని రూ.120 కోట్ల పెండింగ్ బకాయిలను విడుదల చేయడంతోపాటు రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించింది. ఈ ఏడాది ఖరీఫ్ ముగింపు దశలో బిందుసేద్యం అమలుకు ఆ దేశాలు జారీ చేయడం మందకొడితనానికి కారణమనే వాదన వినిపిస్తోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో 31,500 ఎకరాల్లో బిందుసేద్యం సాగుకు ఎపిఎంఐపి సిద్ధమైంది. ప్రభుత్వం 2.5 ఎకరాలు కలిగిన రైతులకు 90 శాతం, ఐదు నుంచి 10 ఎకరాల కలిగిన రైతులకు 70 శాతం చొప్పున సబ్సిడీ సదుపాయాన్ని కల్పించింది. జులై నుంచి రిజిస్ట్రేషన్లకు శ్రీకారం చుట్టింది. జిల్లాలోని 35 మండలాల పరిధిలో 19,668 మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఆర్‌బికె, సచివాలయ హార్టీకల్చర్ విభాగాల కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో రిజిస్ట్రేషన్లను పరిశీలించి, రైతులు తమ వాటా చెల్లింపులకు ముందుకు వచ్చిన 3,3 96 రిజిస్ట్రేషన్‌దారులకు డ్రిప్ సదుపాయాన్ని కల్పించారు. ఈలెక్కన అక్టోబర్ నుంచి నవంబర్ చివరి నాటికి ఎనిమిది శాతానికి పెరిగి 32 శాతానికి డ్రిప్ సదుపాయం పెరిగినట్లు తెలుస్తోంది. ఈలెక్కన రబీ సీజన్ ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో 42 శాతానికి మించి పెరిగే అవకాశాలు లేవని తెలుస్తోంది. జిల్లాలోని 35 మండలాల్లో అత్యధికంగా ప్రొద్దుటూరు 78 శాతం అత్యధిక రిజిస్ట్రేషన్లు చేసుకోగా, అత్యల్పంగా కడప మండలంలో ఒక్క రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోకపోవడం గమనార్హం. జిల్లాలోని పలు డ్రిప్ ఇరిగేషన్ కంపెనీలు ముందుకు రాకపోవడంతో మందగమనం కొనసాగుతోంది. ప్రొద్దుటూరులో గరిష్టంగా 88 శాతం తరువాత పెద్దముడియం 54 శాతం, చెన్నూరు 61, చక్రాయపేట 61, బద్వేల్ 59, పెద్ద ముడియం 56, చాపాడు 50, లింగాల 49 శాతం చొప్పున గరిష్టంగా డ్రిప్ సాగు చేసినట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా 3,396 మంది దరఖాస్తుదారులకు సూక్ష్మసేద్య సాగుకు అవకాశం లభించింది.

లక్ష్యాన్ని చేరుకుంటాం

ఈ ఏడాది మార్చి వరకు డ్రిప్ సదు పాయ కల్పనకు అవకాశం ఉంది. జులై నుంచి నేటి వరకు 24 శాతం సూక్ష్మసేద్య సాగుకు అవకాశం కల్పించాం. మార్చి వరకు డ్రిప్ సదుపాయానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు సహకారాన్ని అందిస్తాం. 2023 ఆర్థిక సంవత్సరం ప్రారంభ సమయానికి నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకుంటాం.

- పి.రవీంద్రనాథరెడ్డి, ఎపిఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్, కడప.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిఆర్ఒ

రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరిస్తున్న రిమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ

ప్రజాశక్తి - కడప

రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని. అందుకోసం దేశ పౌరుడిగా ప్రతి భారతీయుడు తన వంతు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో 73 వ 'భారత రాజ్యాంగ దినోత్సవం' పురస్కరించుకుని భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి డిఆర్ఒ గంగాధరగౌడ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ భారతీయ పౌరుడిగా రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ గ్రంధాన్ని 1949 నవంబర్ 26న దేశానికి అంకితం చేసి ప్రపంచ చరిత్రలో భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని పరిమళింపజేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి తోపాటు కలెక్టరేట్ లోని అన్ని విభాగాల సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో..** రాజ్యాంగంలో జీవించే హక్కు, చట్టం అందరికీ సమానమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. సోలమన్ రాజు, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత అన్నారు. రాజ్యాంగ, న్యాయ, వరకట్న వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవా సదన్ భవన్, వైవీయూలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయ మూర్తులు సిఎన్. మూర్తి, ఇంతియాజ్ అహ్మద్, గీత, సీనియర్ సివిల్ జడ్జి హేమలత, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ప్రదీప్ కుమార్, యోగి వేమన యూనివర్సిటీ ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, ప్రొఫెసర్ వినోదిని, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు. **ఎస్‌పి కార్యాలయంలో..** ఎస్‌పి అన్బురాజన్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుని వారి త్యాగాలను ఈ సందర్భంగా వివరించారు. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, జమ్మల మడుగు డిఎస్‌పి నాగరాజు, శ్రీనివాసులు, మహబూబ్ బాష, జార్జ్, వీరేష్, సోమశేఖర్ నాయక్, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **ఆర్ట్స్ కళాశాలలో..** రాజనీతి శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ పి. హరిప్రసాద్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ప్రాముఖ్యత, ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు చక్రవర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లు డాక్టర్ వై, సావిత్రి, డాక్టర్ ఎ. నాగరాజు, ఎకనా మిక్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ బి. విజయకుమార్, కె. శివరాం, తెలుగు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ యు. రమ్య జ్యోతి, హిస్టరీ విభాగం అధ్యాపకులు శివపార్వతి, గయాజ్ రాజ్యాంగ దినోత్సవ ప్రత్యేకతలను వివరించారు. **ఎస్.వి. ఇంజనీరింగ్ కళాశాలలో..** భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 'ఇండియా-ది మదర్ ఆఫ్ డెమోక్రసీ' అనే అంశంపై వక్తృత్వ, 'సర్ప్రైజింగ్ ఫాక్ట్స్ అబౌట్ ఇండియన్ కాన్స్టి ట్యూషన్' అనే అంశంపై పోస్టర్ ప్రజెంటేషన్ వంటి పోటీలను నిర్వహించారు.అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వీర.సుదర్శన రెడ్డి, సిఎస్ఎం విభాగాధిపతి పి.ఎ. రమేష్, ఇసిఇ విభాగ అధిపతి బి. ప్రవీణ్ కుమార్, సిఎస్‌సి విభాగ ధిపతి జి. శ్రీనివాసులు ఎస్ అండ్ హెచ్ విభాగ అధిపతి ఎస్. ఇలియాస్ అలీ, ఈవెంట్ కో- ఆర్డినేటర్స్ డాక్టర్ వై.నాగేంద్ర, ఎన్ షరీఫ్ తోపాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..** భారత 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు సంఘటి మనోహర్, పిసిసి డెలిగేట్ బండి జకరయ్య, కాంగ్రెస్ మీడియా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి విష్ణు ప్రీతం రెడ్డి, సత్తార్, నజీర్ అహ్మద్, చీకటి చార్లెస్, మల్లెం విజయ భాస్కర్, విజయ్ కుమార్, బాబు, ప్రసాద్ గౌడ్, కులయప్ప, గొర్ల శ్రీనివాసులు, సాదికలి , ఆనంద్, వేణుగోపాల్ సూర్యుడు, సుబ్బారెడ్డి, సుశీల్ కుమార్, బండ ప్రసాద్,ఓబులేసు, గంగాధర్, రసూల్, ఇంతియాజ్, మాబు పీరా, లోకేశ్వరి, గౌరీ, మల్లికబేగం, అమీన్ పీర్, పాల్గొన్నారు. **వైసిపి జిల్లా కార్యాలయంలో..** వైసిపి నగర ఎస్‌సి సెల్ అధ్యక్షులు చైతన్య ఆధ్వర్యంలో వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, ఎంఎల్ఎ రవీంద్రనాథ్ రెడ్డి, పార్టీ నాయకులు, మహిళా నాయకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు జిల్లా, నగర అనుబంధ విభాగ అధ్యక్షులు, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జులు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రిమ్స్ వైద్య కళాశాలలో..** జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథులుగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. సురేఖ హాజరై రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్. రాజు దాసరి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్‌డా.కె. ఎస్.ఎస్ .వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాళ్లు కె.పి.వరలక్ష్మి, లక్ష్మీ బాయి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **అల్ హబీబా డిగ్రీ కళాశాలలో** నగరంలోని అల్ హబీబా డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు రాజ్యాంగ విధివిధానాలు హక్కుల పై వ్యాసరచన పోటీలు జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తాహీర్, నెహ్రూ యువ కేంద్రం ఆఫీసర్ మణికంఠ, స్టెప్ మేనేజర్ సుబ్బరాయుడు సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వ్యకృత పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి జ్ఞాపికతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పి. వి. రమణ, లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు మిత్ర యోగ రంగనాథ్ రెడ్డి, అల్ హబీబా డిగ్రీ కళాశాల చైర్మన్ అక్బర్ అలీ ఖాన్,డ్రగ్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి.ఎస్. నాసిర్ హాజరయ్యారు. **పోరుమామిళ్ల :** జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్త రవిప్రకాశ్‌రెడ్డి, మానవ హక్కుల పరిరక్షణ ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్ రావు స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ ఎల్. మల్లికార్జున, ఎపి దళిత వేదిక రాష్ట్ర కన్వీనర్ నారాయణ, మానవ హక్కుల పరిరక్షణ చీఫ్ అడ్వైజర్ ఫణిరావు, దళిత సంఘం నాయకులు, మానవ హక్కుల పరిరక్షణ ప్రతినిధులు జి.గంగన్న, ఎర్రబెల్లి ఓబయ్య. ముత్యాల చిన్నరాయుడు పాల్గొన్నారు. **చెన్నూరు:** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎఒ శకుంతల, బాష, కొండపేట సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, టి.ఎన్. చంద్రారెడ్డి, డాక్టర్ పిచ్చయ్య, సురతాని శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. **అట్లూరు :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పరస్కరించుకుని డివైఎఫ్ఐ యువజన సంఘం అధ్వర్యంలో శనివారం అట్లూరు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ కార్యక్రమంలో సాగర్ పుల్లయ్య జగదీష్ విద్యార్థులు పాల్గొన్నారు. **తహశీల్దార్ కార్యాలయంలో..** తహశీల్దార్ శ్రీవాణి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యుఒ నాగదాసరి ప్రసాద్, హాస్టల్ సిబ్బంది పుల్లయ్య, రమణమ్మ, హై స్కూల్ ఉపాధ్యాయులు ఖాదర్, రమేష్ యాదవ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థికి సర్టిఫికేట్ అందజేస్తున్న ప్రతినిధులు

మాట్లాడుతున్న డాక్టర్ హరిప్రసాద్

విజేతలతో ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్

కన్నీటివెతలు!

ప్రజాదృష్టి

జిల్లాలో కూల్చివేతలపర్వం జోరందుకుంది. కడప నగరం నుంచి ప్రొద్దుటూరు పట్టణానికి కూల్చివేతలు చేరుకోవడం విస్మ యాన్ని కలిగిస్తోంది. కడప నగరం పరిధిలోని మాసాపేటలో జన సంచారం, వాహన రద్దీ తక్కువగా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసు కుని ఆక్రమణల పేరుతో ఇళ్లను కూల్చివేయడం తెలిసిందే. మాసా పేట బ్రిడ్జి అనంతరం దేవునికడప రోడ్డు విస్తరణ పరిధిని తగ్గించ డంలోని ఆంతర్యమేమిటనే వాదన వినిపిస్తోంది. నిరుపేదలకు ఒక న్యాయం, ధనిక స్వామ్యానికి మరో న్యాయమా అంటూ నిలదీస్తున్న వైనం విస్మయాన్ని కలిగిస్తోంది. ఏళ్ల తరబడి అభివృద్ధి పనుల పేరుతో తమ కేటాయింపులతో కూడిన కూడును లాక్కోవడం, తాజాగా ఎన్నో ఏళ్ల శ్రమతో నిర్మించుకున్న తమ గూడుపై బుల్డో జర్లతో వచ్చి కూలదోయడం ఏమిటనే విమర్శలకు మిన్నంటుతున్నాయి. కడప పట్టణంలో వాహన, జన రవాణాకు ఇబ్బందిగా మారిన గోకుల్‌లాడ్జి సెంటర్ దగ్గర నుంచి కృష్ణా సర్కిల్, అన్నమయ్య సర్కిల్, వై జంక్షన్, అప్సర సర్కిల్ వంటి వంటి రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను వదిలిపెట్టడమేమిటని, పట్టణ శివారులోని నిరుపేదల కాలనీలను ఎంపిక చేసుకుని మరీ కూల్చివేతలు సాగించడం విస్మ యాన్ని కలిగిస్తోంది. తరాల తరబడి వ్యయ ప్రయాలకు ఓర్చి నివా సాలు ఏర్పరుచుకున్న తమ ఇళ్లను కూల్చేయడాన్ని ఎవరికి చెప్పు కోవాలో తెలియని దీనస్థితి నెలకొంది. ఇదేతరహాలో ప్రొద్దుటూరు పట్టణంలోని వాజ్‌పేయానగర్‌లోని 1.2 ఎకరాల స్థలంలోని పేదల గుడిసెలను కూల్చివేత విస్మయాన్ని కలిగిస్తోంది. దళితులు, బడుగు, బలహీన వర్గాల ఓట్ల దన్నుతో పాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తమ గుడిసెలపైకి బుల్డోజర్లు నడిపించడం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. తరాల తరబడి పాములు, తేళ్లు, కంపచెట్ల మధ్య జీవనం సాగించారు. తరాల తరబడి ఎన్నడూ లేని రీతిలో గుడిసెలను కూల్చివేయడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగి స్తోంది. జిల్లాలో కడప తరువాత బద్వేల్, ప్రొద్దుటూరు, రాజంపేట పట్టణాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న సంగతి తెలి సిందే. ఇందులో బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను కబ్జాదారులు స్వాహా చేసుకోవడం, కొందరిపై కేసులు నమోదు చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రొద్దుటూరు పట్టణం వంతు వచ్చింది. ప్రొద్దుటూరు పట్ట ణానికి రింగురోడ్డు ఏర్పాటు కావడం నిరుపేదలకు శాపంగా మారింది. స్థల యజమానుల పేరుతో కబ్జాదారులు కుమ్మక్కై, తమ గూడుకు ఎసరు తేవడం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో 30 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకల్బాలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఎన్నో ఏళ్లుగా ఉంటున్న తమ గుడిసెలను కూల్చి వేస్తుంటే కళ్లప్పగించి చూస్తుండమేమిటనే ఆక్రందన అరణ్యరోదనగా మారింది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వ్య.కా.స రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

కడప అర్బన్ : ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో డిసెంబర్ 8,9,10 తేదీల్లో నిర్వహించబోయే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. శివకుమార్, వి.అన్వేష్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం కడప జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ రెక్కల కష్టం పై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు భూమి, ఉపాధి కనీస వేతనం, సామాజిక న్యాయం లభించాలనే లక్ష్యంతో 1934 సంవత్సరంలో నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య స్థాపించారని అన్నారు. అక్కడ ప్రారంభమైన సంఘం నేటి దేశవ్యాప్తంగా 80 లక్షల సభ్యత్వంతో కష్టజీవుల హక్కుల కోసం చట్టాలు సాధన కోసం సమరశీలంగా పోరాడుతుందని తెలిపారు. బహిరంగ సభకు ముఖ్య వక్తగా మాజీ ఎంపీ బృందా కరత్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ. విజయరాఘవన్, బి. వెంకట్ హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె. నర్సయ్య, చంద్రశేఖర్, సురేష్‌బాబు పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు ఇవ్వలేం

కడప అర్బన్ : పంచాయతీ నిధుల నుంచి గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు ఇవ్వలేమని సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండ్రెడ్డి శివచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామమోనిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా పంచాయతీ సర్పంచుల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సర్పంచుల హక్కులను కాపాడాలని కోరారు. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా పారిశుద్ధ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు కేంద్రమే జీతాలు చెల్లించాలని, నవంబర్ నుంచి పంచాయతీలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. పంచాయతీలో నిధులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కలెక్టరు, జెసి, జిల్లా పంచాయతీ అధికారి సర్పంచులకు ఫోన్ చేసి గ్రీన్ అంబాసిడర్‌లకు జీతాలు ఇవ్వాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. సమస్యల పరిష్కారానికి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. సమావేశంలో సర్పంచులు పుత్తా ఎల్లారెడ్డి, గంగిరెడ్డి, వెంకటసుబ్బయ్య, గురు శేఖర్ రెడ్డిపాల్గొన్నారు.

బోగస్ ఓట్లను తొలగించాలి : యుటిఎఫ్



ఆందోళన చేస్తున్న యుటిఎఫ్, ఎస్‌టియు నాయకులు

కడప అర్బన్ : వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించబోయే ఎంఎల్‌ఎసి ఎన్నికల్లో భాగంగా నమోదైన అనర్హుల ఓటరు నమోదు రాజ్యాంగ ఉల్లంఘన అని యుటి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నకేశవ రెడ్డి, రాష్ట్ర నాయకులు బాలగంగి రెడ్డి, ఇలియాస్ బాషా పేర్కొన్నారు. శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్‌టిజి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టీచర్ ఎమ్మెల్సీ బోగస్ ఓట్లు తొలగించాలంటూ యు టిఎఫ్, ఎస్‌టియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగస్ ఓట్లు చేర్పించడం చూస్తుంటే తప్పుడు మార్గంలో శాసనమండలిలో గెలవాలనుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అక్రమ మార్గాలలో పదవులు చేజిక్కించుకోవడానికి అడ్డదారులు తొక్కుతూ అనర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డం దారుణమని వాపోయారు. ఒక్క కడప పట్టణంలోనే 700 మంది ఉపాధ్యాయుల ఓటర్లుగా ప్రకటించగా అందులో 200 మందికి పైగా బద్వేల్ లో, 100కు పైగా ప్రొద్దుటూరులో, 200 పైగా అనర్హులు ఉన్నట్లు తెలుస్తుందని చెప్పారు. ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా 40 శాతం పైగా అనర్హులను ఓటర్లుగా నమోదు చేశారని చెప్పారు. అర్హులైన ఉపాధ్యాయుల ఓట్లను తొలగించడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. **బద్వేలు :** యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, గౌరవాధ్యక్షులు ఎస్.ఓబుల్ రెడ్డి, ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్. వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం బద్వేలులోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

గురుకుల్ విద్యాపీఠ్‌లో ఫుడ్ ఫెస్టివల్

వంటకాలను పరిశీలిస్తున్న నిర్వాహకులు

కడప అర్బన్ : నగరంలోని ఎన్‌జిఒ కాలనీలో ఉన్న గురుకుల్ విద్యాపీఠ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థులకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. శనివారం భారతీయ సాంప్రదాయక వంటకాల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫుడ్ ఫెస్టివల్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల చిరు ధాన్యాలతో వంటకాలను తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎవిఆర్ విద్యా సంస్థల అధినేత ఎ.వెంకటేశ్వర్లు, పాఠశాల డైరెక్టర్ ఎ.వీరకుమారి, సిఇఒ ఎ.ఎల్.వివేకానంద, డి.పల్లవి మాట్లాడుతూ విద్యా ర్థులు చదువుతో పోటీ ఇతర రంగాల్లో ప్రావిణ్యం పొందడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఫాస్టు ఫుడ్ జోలికి వెళ్లకుండా సాంప్రదాయ తిండి తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.మునిచంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

చింతకొమ్మదిన్నె : డిసెంబర్ 3 నుంచి 5 వరకు రాష్ట్రస్థాయి వ్యవసాయ సదస్సులు నిర్వహిస్తున్నారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కెవికె శాస్త్రవేత్త డాక్టర్ వీరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య ఎన్‌జిరంగా విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా గుంటూరులోని లామ్ ఫారంలో ఆధునిక సాంకేతికతలపై మూడు రోజులు పాటు నిర్వహించే సదస్సులో వ్యవసాయ పనిముట్లు, పరికరాలు, యంత్రాలను ప్రదర్శిస్తారని తెలిపారు. అనంతరం నూతన సాంకేతిక పద్ధతులపై శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి చర్చ గోష్టి కార్యక్రమం నిర్వహిస్తారని, అలాగే డ్రోన్, రోబోటిక్స్ వంటి నూతన సాంకేతికతలపై ప్రత్యక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

కడప : ఓపిర్ మినిస్ట్రీ జిల్లా అధ్యక్షులు పాస్టర్ చార్లెస్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కడప రవీంద్ర నగర్ లా కళాశాల వద్ద సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి. రవికు మార్ విచ్చేసి చక్కటి వాక్య సందేశం అందించారు. ముఖ్యఅతితులుగా కడప జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షులు మల్లెం. విజయ భాస్కర్, బిషప్ కె. శా మ్యూల్ బాబు హాజరయ్యారు. పాస్టర్ కస్తూరి సుధాకర్ అధ్యక్షత వహించారు. చక్కటి సంగీతం ద్వారా మధురమైన పాటలు వినిపించారు. కార్యక్రమంలో కర్నూల్. పాణ్యం, ప్రాంతాల నుండి ఓపీర్ మినిస్ట్రీ దైవ సేవకులు హాజరయ్యారు.

సురేష్‌బాబు నియామకంపై హర్షం

కడప : వైసిపి జిల్లా అధ్యక్షునిగి తిరిగి సురేష్‌బాబు నియమితులైన సందర్భంగా శనివారం నగరంలోని అపూర్వ కళ్యాణమండపం లో అనంతపురం జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, రిజ్వాన్ యాసీన్ రహీం, వంశీ, రవి, అబ్బాస్, విష్ణు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

అంధ్రా అండర్-16 క్రికెట్ జట్టు కెప్టెన్‌గా బి.ప్రణవ్‌రెడ్డి

కడప : ఆంధ్రా రాష్ట్ర అండర్-16 క్రికెట్ జట్టుకు జిల్లాకు చెందిన బి.ప్రణవ్ రెడ్డి కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఆయనతోపాటు మరో ముగ్గురు మరో ముగ్గురు జిల్లాకు చెందిన క్రీడాకారులు ఆర్.ప్రణీల్‌రెడ్డి, ఎ.ఎస్.ఆర్ధిత్‌రెడ్డి, స్టాండ్‌బైగా డి.రణధీర్‌రెడ్డి ఎంపికైనట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి పి.సంజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

సొంత వైద్యం ప్రమాదకరం

బద్వేలు : సొంత వైద్యం ప్రమాదకరమని తొట్టిగారి పల్లె వైద్య అధికారి వినయ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని అనంతరాజుపురంలో శనివారం హెల్త్ క్లినిక్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విలేజ్ క్లినిక్ ద్వారా వైద్యాన్ని ప్రజలకు చేరువ చేసిందని చెప్పారు. ప్రయివేట్ ఆసుపత్రులకు వెళ్లి వేల రూపాయలు పోగొట్టుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, సూపర్వైజర్ వెంకటమ్మ, 104 రవిశంకర్, సిహెచ్ఒ శిరీష, హెల్త్ అసిస్టెంట్ జనార్ధన రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు పోటీలు

ప్రజాశక్తి - కడప అర్బన్

హెలన్ కెల్లర్స్ బధిరుల ఉన్నత పాఠశాల, పునరావాస కేంద్రం, కడప వారు ఈనెల 29, 30 తేదీల్లో విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ట్యాలెంట్ సర్చ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ డాక్టర్ పి.దౌలత్‌ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6 నుంచి డిగ్రీ చదువుతున్న విద్యార్థులు హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 29న ఉదయం 9.30 గంటలకు చెవిటి-మూగ విద్యార్థులకు చిత్రలేఖన పోటీ హెలన్ కెల్లర్స్ బధిరుల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత పై పోటీ ఉంటుందని తెలిపారు. 11 గంటలకు అంధ విద్యార్థులకు ప్రభుత్వ అంధుల ఉన్నత పాఠశాల, శంకరాపురం, కడపలో దేశభక్తి గీతాల పోటీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. 30న శారీరక, మానసిక విద్యార్థులకు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉంటుందని తెలిపారు. పోటీ ఆరోగ్య పరిరక్షణకు పరిసరాల పరిశుభ్రత, మానసిక విద్యార్థులకు జానపద నృత్య పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ వెంట సదరం డాక్టర్ సర్టిఫికెట్, పాఠశాల, కళాశాల హెచ్ఎం, ప్రిన్సిపల్ జారీ చేసిన స్టడీ సర్టిఫికెట్ తీసుకురావాలని తెలిపారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు డిసెంబర్ 3న నిర్వహించే అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం రోజు బహుమతులు, సర్టిఫికెట్లు హెలన్ కెల్లర్ బధిరుల ఉన్నత పాఠశాలలో అందిస్తామని పేర్కొన్నారు.

స్కూల్ గేమ్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

కడప అర్బన్ : రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ క్రీడ పోటీలకు కడప నగరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి విద్యార్థినులను ఫిజికల్ డైరెక్టర్ వెంకటసుబ్బమ్మను అభినందించారు.

'స్వచ్ఛ భారత్'లో విద్యార్థులు

కడప అర్బన్ : మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ ప్రోగ్రామ్‌లో భాగంగా డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శనివారం నగరంలోని కో-ఆపరేటీవ్ కాలనీలో నెహ్రూ పార్క్, రాజ రాజేశ్వరీ ఆలయం దగ్గర పరిసరాలు శుభ్రం చేశారు. ప్లాస్టిక్ కవర్లు, చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించారు.

మాతృ మరణాలు అరికట్టాలి

కడప అర్బన్ : జిల్లాలో మాతృమరణాలు అరికట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నాగరాజు ఆదేశించారు. శనివారం వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో మాతృమరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3న కొత్త మాధవరం సచివాలయ పరిధిలోని దేరంగుల సునీత డెంగ్యూ జ్వరంలో హైదరాబాద్ సిటీ కేర్ ఆసుపత్రిలో మరణించారని పేర్కొన్నారు. ఇలాంటి మరణాలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు.

పంచముఖ వ్యూహంతో ఎదుర్కొంటాం

మాట్లాడుతున్న తులసిరెడ్డి

కడప : 2024 ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ పంచముఖ వ్యూహంతో ఎదుర్కొంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శనివారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు ఎండగడతామన్నారు. కేంద్రం రాష్ట్రాన్ని ఏ విధంగా అన్యాయం చేసిందో ప్రజలకు వివరించి చెబుతామన్నారు. ప్రత్యేక హోదా కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. కేంద్రం రాయలసీమ ఉత్తరాంధ్రాలకు కూడా అన్యాయం చేసిందన్నారు. విభజన చట్టంలోని అనేక హామీలు అలానే ఉండిపోయాయి అన్నారు. 2024లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల పథకాన్ని అమలు చేస్తామన్నారు. అనంతరం పార్టీ నాయకులు తులసిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలిశ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి, బండి జకరయ్య, నజీర్ అహ్మద్, సత్తార్, చార్లెస్, విజయ భాస్కర్, విజయ్, హరి పుల్ల, చంద్రశేఖర్ రెడ్డి, అలీ ఖాన్, ప్రసాద్ గౌడ్, కులయప్ప, గొర్ల శ్రీనివాసులు, బాబు, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, నాగరాజు, వేణుగోపాల్ రెడ్డి, గౌరీ, లోకేశ్వరి, మల్లికా బేగం, వేణుగోపాల్, ఆనంద్, సూర్యుడు, పాల్గొన్నారు.

గణేష్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

చెన్నూరు : వైసిపి సీనియర్ నాయకుడు, కడప మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెడపల్లి గణేష్ రెడ్డిని కమలాపురం శాసనసభ్యులు పోచం రవీంద్రనాథ్ రెడ్డి శనివారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. గణేష్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. త్వరగా కోలుకోవాలని ఎంఎల్ శ్రీ వెంట ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, ప్రతాప్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి గుద్దేటి పుల్లారెడ్డి పాల్గొన్నారు

లైంగిక వేధింపుల నిరోధక విభాగం ఏర్పాటు

ప్రజాశక్తి - కడప అర్బన్

లైంగిక వేధింపుల నిరోధక విభాగం అంతర్గత ఫిర్యాదుల కమిటీని విశ్వవిద్యాలయ నిధుల సంఘం, విశ్వవిద్యాలయ వి సి ఆచార్య మునగల సూర్యకళావతి మార్గదర్శకాల మేరకు ఏర్పాటు చేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య డి.విజయరాఘవ ప్రసాద్ వెల్లడించారు. ఉన్నత విద్యా సంస్థలలో మహిళా ఉద్యోగులు, విద్యార్థులు ఉంటున్న నేపథ్యంలో నూతనంగా ఏర్పాటైన విభాగం ద్వారా లింగ సమానత్వాన్ని సాధించడం, లింగ పక్షపాతం, వివక్ష తొలగింపు, లైంగిక వేధింపులు, ఇతర లింగ ఆధారిత హింస నిర్మూలన కోసం కమిటీ పనిచేస్తుందన్నారు. ఆయా విభాగాధిపతులకు నియామకపు పత్రాలను ఉపకులపతి అందజేశారు.

పోరాటానికి జనసేన మద్దతు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఆర్‌టిపిపిలో కాంట్రాక్ట్ కార్మికులు, భూ నిర్వాసితులు కొద్దిరోజులుగా చేస్తున్న ఆందోళనకు శనివారం జనసేన పార్టీ మద్దతు తెలిపింది. ప్రాజెక్ట్ మెయిన్ గేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌టిపిపి జెఎసి నాయకులు మాట్లాడుతూ తమది న్యాయమైన పోరాటమన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. వీరి పోరాటానికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జమ్మలమడుగు నాయకులు అల్లం సూర్యనారాయణ, నాగార్జున, సుబ్బు, జావీద్, పవన్, ఆది మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. 600ఎండబ్ల్యు గేట్ వద్ద భూ నిర్వాసితులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో రెండో రోజు శనివారం రమణారెడ్డి, వెంకటశివ, శంకర్, సుబ్రమణ్యం, ఓబులేసు, చిన్న బయన్న కూర్చున్నారు.

దీక్షలకు మద్దతు తెలుపుతున్న జనసేన నాయకులు

టిడిపి నాయకులకు అభివృద్ధి కనిపించడం లేదా..?

- చర్చకు సిద్ధమా! : వైసిపి నాయకులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో రూ.70 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు టిడిపి నాయకులకు కనిపించడం లేదా అని ఎంపిపి టి.లక్ష్మయ్య, మాజీ జడ్‌పిటిసి ఎస్‌ఆర్ బాల నరసింహారెడ్డి ప్రశ్నించారు. ఎంపిపి శనివారం తన కార్యాలయంలో వైసిపి నాయకులతో విలే కరులతో మాట్లాడుతూ శుక్రవారం ఖాదర్‌పల్లెలో టిడిపి నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్ సంక్షేమం తప్ప, అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని పేర్కొనడం తగదన్నారు. గత మూడున్నరేళ్ల కాలంలో సంక్షేమంతోపాటు అభివృద్ధికి ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. కేవలం రోడ్లు, భవనాలకు మండల పరిధిలో రూ.70 కోట్లు ఖర్చు చేశామన్నారు. గత టిడిపి హయాంలో గుంతలు పడిన నక్కలదిన్నె, చిన్న గురువులూరు, ఆనందాశ్రమం, వియ్యపాడు గ్రామాల రోడ్లను వైసిపి ప్రభుత్వం నూతనంగా నిర్మించామన్నారు. కేవలం ఖాదర్‌పల్లె గ్రామానికి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.67 లక్షలతో సిమెంట్ రోడ్లు, రూ.85 లక్షలతో సచివాలయం, ఆర్‌బికె, హెల్త్ సెంటర్ నిర్మించామన్నారు. నాడు-నేడు ద్వారా రూ.కోటితో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేశామని, మొత్తం కలిపి రూ.2.54 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇవే కాకుండా సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కోసం రూ.1.10 కోట్ల ప్రతిపాదనలు పంపామన్నారు. గడపగడపకు కార్యక్రమం నిధులు రూ.20 లక్షలు మంజూరయ్యాయన్నారు. వెదురూరు వద్ద జలక స్కూల్‌లో ఆవరణలో చిత్తశుద్ధి ఉంటే మండలంలోని ఏ గ్రామంలోనైనా అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆదిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ జయరామిరెడ్డి, నాయకులు జైనుల్లా, షఫీ, బోలెరో బాషా, భాస్కర్‌రెడ్డి, వాలంగుంట్ల పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి, వైసిపి నాయకులు

పట్టణ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ముద్దనూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లా జానీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జమ్మలమడుగు ప్రజలు ఎగ్జిబిషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోవు రోజుల్లో జమ్మలమడుగు పట్టణాన్ని అన్ని వసతులతో సుందర నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, డైరెక్టర్ మార్పుల్ శ్రీను, వైసిపి నాయకులు మురళీకృష్ణ, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నాణ్యమైన భోజనాన్ని అందించాలి : ఆర్‌డిఒ

పులివెందుల రూరల్ : హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆర్‌డిఒ వెంకటేష్ ఆదేశించారు. శనివారం ఆర్‌డిఒ కార్యాలయంలో డివిజన్ పరిధిలో ఉన్న గురుకుల పాఠశాల నిర్వాహకులు, హాస్టల్ వార్డెన్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భద్రతకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. వారికి నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్నామని వారు తెలిపారు.

యజమానులు 30 ఏళ్లుగా ఎక్కడున్నారు..?

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

30 ఏళ్లుగా స్థల యజమానులు ఇప్పుడు ఎక్కడి నుంచి వచ్చారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముక్తియార్ ప్రశ్నించారు. స్థానిక వాజ్‌పేయి నగర్‌లో శనివారం టిడిపి బృందం 10వ వార్డు ఇన్‌ఛార్జి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో కూల్చివేతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ముక్తియార్ మాట్లాడుతూ 30ఏళ్లుగా దళిత ప్రజలు ఇక్కడ గుడిసెలు వేసుకుని ఉంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీ, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు అన్ని విధాల సహకరించారన్నారు. ఆ రోజు పట్టా భూమిలో ఎలా వేసుకుంటారని చెప్పి ఉంటే ఈ సమస్య ఉండేదికాదన్నారు. అప్పుడు వ్యవస్థలో అధికారులు లేరా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రాచమల్లు వాజ్‌పేయి నగర్ వాసులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎన్ని రోజులైనా వారికి టిడిపి ఇన్‌ఛార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భోజన వసతి కల్పిస్తామన్నారు. పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్‌రెడ్డి, రాజాసాహెబ్, టిడిపి మండల అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గ్యాస్ ప్రమాదంలో అత్తాకోడలు మృతి

ముద్దనూరు : మండలంలోని బొడుగువారిపల్లె గ్రామంలో చోటుచేసుకున్న గ్యాస్ ప్రమాదంలో అత్త, కోడలు మృతి చెందారు. సిఐ మోహన్‌రెడ్డి తెలిపిన ప్రకారం వివరాలిలా... ఈ నెల 21న గ్రామంలో వీరరెడ్డి నాగిరెడ్డి భార్య నాగమ్మ, కోడలు లక్ష్మీనారాయణమ్మ వంట చేసేందుకు గ్యాస్ సిలిండర్ మార్చే క్రమంలో పైప్ ఊడిపోవడంతో గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగి తీవ్రంగా గాయపడ్డారు. వీరిని ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి అత్త నాగమ్మ (69), శనివారం తెల్లవారుజామున వీరారెడ్డి రామచంద్రారెడ్డి భార్య లక్ష్మీనారాయణమ్మ (38) మృతి చెందింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఆప్‌ను ఆదరించండి

వేంపల్లె : అరవింద్ క్రేజీవాల్ పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్ కోరారు. శనివారం ఆమ్‌ఆద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేంపల్లె పుర వీధుల గుండా ఆ పార్టీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో పాలిస్తున్న ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రజలకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో సఫలీకృతమైందన్నారు. అవినీతి లేని పాలనను ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల పంజాబ్‌లో కూడా అధికారంలోకి వచ్చిందని చెప్పారు. గుజరాత్ ఎన్నికల్లో కూడా గెలిచే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

న్యాయస్థాన తీర్పును గౌరవించాల్సిందే : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పట్టణంలోని వాజ్‌పేయినగర్‌లో 1.30 ఎకరాల్లో 88 మంది నివాసాలను ఏర్పాటు చేసుకొని 25ఏళ్లుగా అనుభవిస్తున్నారని, దీనిపై న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవిం చాల్సిందేనని ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. దీనిపై అక్కడ నివాసముంటున్నవారు రాద్ధాంతం చేయడం సముచితం కాదన్నారు. మున్సిపల్ చైర్మన్ చాంబర్లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ స్థలానికి సంబంధించి భూ యజమాని ఆక్రమణదారులు వెంటనే ఖాళీ చేయాలని కోరారని తెలిపారు. ఆక్రమణదారులు పట్టించుకోకపోవడంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. దీనిపై గత ఫిబ్రవరి 24న కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అప్పట్లో తాము, పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆరు నెలల గడువు ఇచ్చామన్నారు. ఈ మేరకు మీనాపురం గ్రామం వద్ద ఒకొక్కరికి రెండు సెంట్ల స్థలాన్ని కేటాయించి అందులో పక్కా ఇళ్లను నిర్మించి నాలుగు నెలల్లో ఇస్తామని చెప్పామన్నారు. బాధితులకు పట్టణంలోని ఆయా కళ్యాణమండపాలలో అన్ని సౌకర్యాలతో వసతి ఏర్పాటు చేసి ఇల్లు కట్టే వరకు వారిని పోషిస్తానన్నారు. ప్రతిపక్ష పార్టీగా పేద ప్రజలకు మీరు ఎంత సహాయం చేస్తారో తెలిపితే అంత సహాయం చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానన్నారు. ఇప్పటికైనా బాధితులు సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్స్ వరికూటి ఓబుల్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, జిలాన్, సత్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి

ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ : కమిషనర్

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిదిలో జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేకశ్రద్ధ వహించి లబ్ధిదారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. జగనన్న కాలనీలో శనివారం ఇళ్ల నిర్మాణ యజమానులతో అయన లేఔట్ సమస్యలపై చర్చించారు. వర్షంవల్ల అప్రోచ్ రోడ్ దెబ్బతిని ఇసుక, రాళ్లు, ఇటుకలు, సిమెంట్ సరఫరాకు ఇబ్బందిగా ఉందని లబ్ధిదారులు కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఇందుకు ఆయన స్పందిస్తూ వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టినందున భారీ వాహనాల రాకపోకలతో అప్రూచ్ రోడ్ దెబ్బతిందని, మరమ్మతులు చేయించాలని టిడ్కో వారిని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఎఇ సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారుల సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ జగన్నాథ్

రాజ్యాంగ విలువలు తప్పక తెలుసుకోవాలి

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న భూపేష్‌రెడ్డి, నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

భారతదేశంలోని అన్ని మతాల వారికి రాజ్యాంగం ఓ పవిత్ర గ్రంథం అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సి.భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగం ఆమోదించిన రోజు సందర్భంగా శనివారం అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రజలు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దేశ భవిష్యత్ కార్యాచరణకు చక్కటి ప్రణాళిక రాజ్యాంగం అని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, తులసిరెడ్డి, రాయల్ కిరణ్, భక్తవత్సలరెడ్డి, ఫిలిప్, ఖదీర్, ఐజయ్య, సుధీర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, సురేంద్రనాథ్‌రెడ్డి, సూరి, నరసింహ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **చాపాడు :** రాజ్యాంగ విలువలను విద్యార్థులు తప్పక తెలుసుకోవాలని లక్ష్మీపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవహర్ మునీర్ సూచించారు. శనివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి విద్యార్థులతో కలిసి నివాళులర్పించారు. జాతీయ నాయకుల ఫొటోలతో ప్రదర్శన నిర్వహించారు భారత రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఎంపిపి టి.లక్ష్మయ్య పేర్కొన్నారు. శనివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు. **ముద్దనూరు :** మండలంలోని ఉప్పలూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జమ్మలమడుగు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విజేతలకు అధ్యక్షులు భాస్కర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ విజయభాస్కర్‌రెడ్డి, ఎఒ వెంకటకృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ లోకేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ప్రస్తుత పరిస్థితులలో అందరం కాపాడుకోవాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పరస్కరించుకుని జమ్మలమడుగులో ప్రజా సంఘాల అధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరానాల శివకుమార్, సిఐటియు పట్టణ నాయకులు దాసరి విజయ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు నరసింహులు, కె.వి.పి.ఎస్ పట్టణ అధ్యక్షులు దాసు, బాషా, అబ్రహం, అదాము, రవి, ఓబులేసు పాల్గొన్నారు రాజ్యాంగం ఆమోదించిన రోజును పురస్కరించుకొని పలువురు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా కోర్టు సిబ్బంది జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బాబా ఫక్రుద్దీన్ ఆదేశాల మేరకు రాజ్యాంగంలోని ప్రవేశిక పేజీని చదివి వినిపించారు. డైరెక్టర్ వైసిపి నేత సాత్రి మార్బుల్ శీను ఉన్నారు. భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సమ సమాజ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటస్వామి పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సమ సమాజ సమితి నాయకులు ఆల్ఫ్రెడ్, శ్రీనివాసులు, నూర్‌బాషా, గండికోట మహబూబ్ బాషా, ఎం శ్రీనివాసులు, మరి ప్రకాశం, గడ్డం ఓబులేష్, మూగల విజయ్‌కుమార్, గంధం బాబు, ఇమ్మానుయేల్, మంత్రి శీను, బోనం సురేష్, కొట్టాల మహబూబ్ బాషా, రెడ్డితోట యోహాన్, ఎమ్మెస్ బాబు, బి త్యాగరాజ్, టైలర్ చిన్న రాయుడు, పొన్నతోట ప్రసాద్ పాల్గొన్నారు. **వేంపల్లె :** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని ఎంపిపి లక్ష్మి గాయత్రి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సంధర్భంగా అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి నాయకులు పుల్లయ్య, రాజా, రవికుమార్, రఘు, రాముడు, జయరాం, హెచ్‌ఎం విజయకుమారి, ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, సతీష్, ఓబులేసు, శ్రీనివాసులు పాల్గొన్నారు. **ఖాజీపేట :** భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా స్థానిక పిడబ్ల్యుడి బంగ్లా సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర మాల మహానాడు వైస్ ప్రెసిడెంట్ గున్నంపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో సంఘం నాయకులు, నారాయణ పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్‌టిపిపి పౌంటేన్ సర్కిల్‌లో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు సిఇ మురళీకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సమావేశ మందిరంలో సభను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీనియర్ ఇంజనీర్ నాగభూషణరావు, ఎస్ఇ సోమశేఖర్‌రెడ్డి, ఎస్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఓబులేసు, మునెన్న, భాస్కర్, కార్మిక సంఘాల నాయకులు 1104 మహేష్‌రెడ్డి, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పొన్నా.శివయ్య, 1535 రమణయ్య, హెచ్29 సుబ్బిరెడ్డి, హెచ్155 శ్రీనివాసులు, వైఎస్ఆర్ యూనియన్ మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. **మైదుకూరు :** సోషియల్ డే సందర్భంగా శనివారం లిటిల్ స్కాలర్ స్కూల్ విద్యార్థులు 200 రకాల మోడల్ బొమ్మలను తయారు చేసి ప్రదర్శించారు. ఫ్రీడమ్ ఫైటర్ వేషధారణలో పిల్లలు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి. సోషల్ టీచర్ ఖదీర్, జయరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన

- టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - మైలవరం

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన నడుస్తోందని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వేపరాల గ్రామంలో బాదుడేబాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ప్రజలతో కలిసి గడపగడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేనేత కుటుంబాలకు ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అభివృద్ధి ఏమి చేయలేదని, గొప్పలు మాత్రమే చెప్పుకోవడం వీరికి అలవాటైపోయిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలన్నారు. అలాగే తనను జమ్మలమడుగు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జంబాపురం రమణారెడ్డి, శ్రీనివాసులు, రాయల్ కిరణ్, నరసింహారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మహత్యలకు దూరంగా ఉండాలి

వేంపల్లె : విద్యార్థులు ఆత్మహత్యలకు దూరంగా ఉండాలని ఇడుపులపాయి ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ సంధ్యారాణి కోరారు. ఇడుపులపాయి ట్రిపుల్‌ఐటిలో శనివారం ఈశ్వర్ సాయి చిత్రపటానికి అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈశ్వర్ సాయి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. ఆత్మహత్యల నిర్ణయాలు తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చుతాయని వివరించారు. సమస్యలు ఉంటే అధికారులు, అధ్యాపకుల దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో ఒఎస్‌డి గంగిరెడ్డి, ఎఒ మహబూబ్ జిలాని, స్టూడెంట్ డీన్ ఇమ్రాన్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ కోటేశ్వరి, సెక్యూరిటీ అధికారి రుషికేశవరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

ముద్దనూరు : జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఒ రమణారెడ్డి అన్నారు. బొందల కుంట గ్రామ పంచాయతీలోని హౌసింగ్ లే అవుట్‌లో శనివారం ఎంపిడిఒ ఆధ్వర్యంలో హౌసింగ్ ఎఇ రవికుమార్ హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పిఆర్ ఎఇ వినయ్‌కుమార్, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

కోవూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.110 / 2007
1. చల్లగుండ్ల నాగేశ్వరమ్మ (Died)
2. చల్లగుండ్ల సుధీర్ ... వాదులు
Vs
1. సోమిశెట్టి కామేశ్వరమ్మ, వగైరాలు ... ప్రతివాదులు
To,
D11. బెస్తవేముల సునీత, W/o సత్యనారాయణ, బ్రహ్మంగారిమఠం గ్రామం, బద్వేలు మండలం, కడప జిల్లా. అను వారికి
వాదులు పైదావాలో పరిహారం కోరి నీమీద దావా దాఖలు చేసియున్నందున నీకు నోటీసు నిమిత్తం వాయిదా **తే2-12-2022** దిన వేసియున్నారు. ఆదినం ఉదయం 10.30 గంటలకు నీవు పై కోర్టులో హాజరై నీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల నీ పరోక్షమందు దావా తీర్మానించబడును.
ఎ. వీరరాఘవ రెడ్డి
వాదుల తరపు వకీలు

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM – II ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT, AT : HYDERABAD
O.P.No. 597 OF 2021
Between:
Zareena Begum and Others ...Petitioners
A N D
T. Nabi Saheb and others ...Respondents
To,
R-1. T. Nabi Saheb, S/o. T. Chinna Dasthagiri, Age: Major, Occ: Driver of Crime Vehicle, R/o. 3/47-3, Mangapatnam, Muddanur, YSR Kadapa Dist. AP-516380 (Driver of Lorry bearing No. AP 04TT 7199)
Please take notice that the above named Petitioners have filed above OP for Compensation against you and other and the said case stands posted to 22-12-2022 for your appearance. Therefore you are hereby directed to appear before the above Hon'ble Court on dated: 22-12-2022 at 10.30 AM either in person or through an Advocate failing which the matter will be decided Exparty.
(By the Order of the Court)
Sd/- BARKA RAJESH KUMAR,
Advocate,
Plot No, 72, RS Colony, Kuntloor, Hayathnagar, Hyderabad- 501505.
Cell: 9700161214

మహారాజశ్రీ ప్రధాన జిల్లా జడ్జి గారి కోర్టులో : కడప.
I.A.NO. 1114/ 2022
A.S.NO. /2022
O.S.NO. 125/2021 ఆఫ్ రెండవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో, కడప.
గోపిరెడ్డి వెంకటరమణారెడ్డి, తండ్రి జి.దేవదాసురెడ్డి, వయస్సు 59 సం॥లు, ప్రభుత్వ ఉద్యోగి, హిందుకులం, నివాసం, డోర్‌నెం.1/431, మారుతినగర్, కడప.
...పిటీషనరు/అప్పీలెంట్
వర్సెస్
1. షేక్ మౌలాలి, తండ్రి షేక్ అబ్దుల్ సయద్, వయస్సు 40 సం॥లు, ముస్లిం కులం, వ్యాపారం వలన జీవనం.
2. షేక్ షంషద్ బేగం, వయస్సు 42సం॥లు, ముస్లిం కులం, ఇరువురి నివాసం: డోర్‌నెం.100/229, విశ్వనాధపురం, ఊటుకూరు పంచాయతి, సికెదిన్నె మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా. ...రెస్పాండెంట్స్/రెస్పాండెంట్స్
రెస్పాండెంట్స్‌కు నోటీసు
పై కనీన పిటిషనరు/ అప్పీలెంట్ రాజశ్రీ 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, కడప వారి కోర్టులోని O.S.NO. 125/2021 లోని డిక్రీ మరియు జడ్జిమెంట్ తేది:01.04.2022 ఇచ్చిన తీర్పును రద్దు పరచి డిక్రీ ఇవ్వవలసినదిగా పై అప్పీలును దాఖలు చేసినారు. సదరు అప్పీలు దాఖల చేయడంలో 13 దినములు ఆలస్యంను మన్నించి అప్పీలు స్వీకరించవలసినదిగా కోరినారు. కావున పై కనీన రెస్పాండెంట్స్‌కు 13 దినముల గడువుపై ఏదైన అభ్యంతరములు వున్నచో పై కనీన కోర్టులో 05.12.2022న ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. మీరు రాని పక్షంలో పై కనీన పిటీషన్ పై మీ పరోక్షమున తీర్మాణం చేయుదురని తెలియజేడయమైనది.
//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
ఎం.సుధాకర్‌బాబ్జీ
అడ్వకేటు, కడప.

మాట నిలబెట్టుకుంటాం

- మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర

ప్రజాశక్తి - మైదుకూరు

ఇచ్చిన మాట ప్రకారం మా దష్టికి వచ్చిన ఏ సమస్య అయినా తాము వెంటనే పరిష్కరిస్తామని మునిసిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర తెలిపారు. శుక్రవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రోడ్లు, డ్రయినేజి, విద్యుత్ సమస్య గురించి వార్డు కౌన్సిలర్లు లేవనెత్తిన వాటిపై వెంటనే చెప్పిన మాట ప్రకారం పరిష్కరిస్తామన్నారు. 7వ వార్డు టివిఎస్‌ఎం స్కూలు వద్ద వీధి స్తంభం లేక వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి తెలిపారు. వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. వారి ఆదేశాల మేరకు శనివారం మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర ఆధ్వర్యంలో స్తంభాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో 7వ వార్డు ఇన్‌ఛార్జి సొద్దల రమేష్ పాల్గొన్నారు.

స్తంభాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్ర

ఘనంగా రవిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - వేంపల్లె

జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం వేంపల్లెలో అభిమానులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఇడుపులపాయి సర్పంచు పొతిరెడ్డి చలపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి కట్ చేసి పంచిపెట్టారు. రాజీవ్ నగర్‌లో ఉన్న మదర్‌థెరిస్సా వృద్ధాశ్రమంలో అన్నదానం చేసి, బెడ్‌షీట్లను 17వ వార్డు మెంబర్ ముత్యాల ఆంజనేయులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. బలిజ సంఘం వీధి ఎంపిటిసి కటిక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయగా, పంచాయతీ కార్యాలయంలో వార్డు మెంబర్ బండల షుకూరు కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. నాగమ్మ నగర్‌లో మదర్‌థెరిస్సా అనాథ వృద్ధులకు కుమ్మరాంపల్లె మాజీ సర్పంచు రామాంజనేయురెడ్డి, వైసిపి దళిత నాయకుడు కమతం రాజా ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో హజ్ హౌస్ డైరెక్టర్ మునీర్, షాదీఖానా ఛైర్మన్ షేక్షావల్లి, మండల ప్రధాన కార్యదర్శి నిసార్, గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు రవిశంకర్ గౌడ్, అబ్దుల్ హకీం, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, వైసిపి నాయకులు, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కేక్ కట్ చేసి తీసిపిస్తున్న సర్పంచు చలపతి

28న వాహనాలకు వేలం

ముద్దనూరు : ఈ నెల 28న ఉదయం ముద్దనూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌లో వాహనాలు బహిరంగ వేలం వేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ చెన్నారెడ్డి తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగలవారు పాల్గొనాలని కోరారు.

సమావేశాలను నిర్వహించాలి

ప్రజాశక్తి - వేముల

స్వయం సహాయక సంఘాలు సమావేశాలను తప్పక నిర్వహించాలని రోజా సూచించారు. స్థానిక స్త్రీశక్తి భవన్‌లో శనివారం మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశాన్ని రోజా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందశాతం హాజరు కావడం వల్ల మహిళలు ప్రభుత్వ పథకాల్లో చైతన్యవంతమయ్యే ఆస్కారం ఉందన్నారు. అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ డిఆర్‌డిఎ ఆంజనేయులు మాట్లాడుతూ రుణాలు మంజూరు చేయుటకు ఎవరైనా డబ్బులు అడిగితే తక్షణమే తమ దృష్టికి తేవాలన్నారు. లింగ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయస్థాయి ప్రచార కార్యక్రమాన్ని సంఘాలలో ప్రతి సభ్యురాలికి అర్థమయ్యేలా వివరించి చైతన్యం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు జ్యోతి, సావిత్రి, నాగేశ్వరమ్మ, మండల సమాఖ్య అకౌంటెంట్ రాంప్రసాద్, గ్రామ సమాఖ్యల అధ్యక్షురాలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

ఉద్యోగోన్నతి పొందిన రెవెన్యూ అధికారి

కొండాపురం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న రాజేశ్వరి అదే కార్యాలయంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఆమె స్థానంలో అనంతపురం జిల్లాకు చెందిన కళ్యాణిని నియమించినట్లు తహశీల్దార్ శోభన్‌బాబు తెలిపారు. రాజేశ్వరి ఉద్యోగోన్నతిపై కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేవారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ తనకు మరిన్ని బాధ్యతలు పెరిగాయన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL., JUNIOR CIVIL JUDGE, KADAPA
O.S. No. 567/2022
Vemula Chennakesavulu, S/o. V.Chennaiah, Hindu, aged 72 years,Pensioner, resident of D.No. 33/54, R.K. Nagar, Kadapa city & District.
...Plaintiff
Vs
Sura Vasudevan, S/o. S. Narasimhulu, Hindu, aged about 58 years,Business, residing at D.No. 6/792, Sankarapuram, Kadapa city & DIstrict.
...Defendant
NOTICE TO DEFENDANT
Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendant to appear on 28-11-2022 at 10:30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.
//By Order of the Hon'ble Court//
SYED MUSHTAQ AHMED
Advocate for Plaintiff,
KADAPA.

In the Court of the Principal Senior Civil Judge. Kadapa
I.A. No. 1826 / 2017
O.S.No.204 / 2007
Kapil Chit Funds Private Ltd., represented by its Recovery Manager ....Petitioner
Vs
1. A. Amarnatha Reddy, S/o. A. Sidda Reddy, aged about 39 years, Conductor, APSRTC. Rayachoty, R/o D.No. 1/131. Alimabad Street, Rayachoty.
2. M. Chand Basha, S/o. M. Chinnappa, aged about 34 years, Conductor, APSRTC. Rayachoty, R/o D.No. 26/103-A, Bethal Colony, Rayachoty.
3. R. Chandrayudu, S/o.R. Nagulaiah, aged about 31 years, S.G. Teacher, MPP School, T. Sakibanda, Chinnamandem, Rayachoty, R/o Abbavaram Vandlapalli Village, Rayachoty.
....RespondentsNo.2,3&5
NOTICE
పై నెంబర్ లోని పిటషనర్ కంపెనీ 2,3 మరియు 5వ రెస్పాండెంట్స్ అయిన మీ మీద పై నెంబర్ పిటీషన్ ను దాఖలు చేసినందున యిందువిషయమై మీ హాజరుగాను 09.12.2022న వాయిదా ఉన్నది. ఆ తేది న ఉదయం 10.30 గంటలకు ఖుద్దునగాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై అక్షేపణలు ఉన్నయెడల కోర్టువారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.
(కోర్ట్ వారి ఉత్తర్వు మేరకు)
M. Nagi Reddy
వాదిదా 09.12.2022 Advocate, Kadapa

గుండెపోటుతో ఎస్‌సి హాస్టల్ వంట మనిషి మృతి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల సమీకృత హాస్టల్‌లో వంట మనిషిగా విధులు నిర్వహిస్తున్న రొంపిచర్ల నాగరాజ(49) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం ఆరోగ్యం సరిగా లేదని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి వెళదామని ముఖం కడుక్కొనిరా అని చెప్పారు. బాత్రూంలోకి వెళ్లిన ఐదు నిమిషాల్లో నాగరాజు విగతజీవిగా మిగిలిపోయాడు. గ్రామస్తులు ఎస్సీ హాస్టల్ వార్డెన్ తిరుపతిరెడ్డి, సుబ్బరాజు తోటి ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. నాగరాజు మరణం పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

మృతి చెందిన నాగరాజు (ఫైల్‌ఫొటో)

ఎమ్మెల్యే అండతో బరిగితెగిస్తున్న కబ్జాదారులు

- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె మండలంలో వైసిపి నాయకుల భూ కబ్జాలు పెరిగాయని, శాసనసభ్యులు నవాజ్ బాషా అండదండలతో భూకబ్జాదారులు బరిగితెగిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు విమర్శించారు. శనివారం మదనపల్లె పట్టణం టౌన్ హాల్ పక్కన కబ్జాకు గుర్కెన ప్రభుత్వ స్థలాన్ని పట్టణ కార్యదర్శి డి.ప్రభాకర్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లె మండలం కమ్మపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నెంబరు 236/5లో ఉన్న 7 సెంట్ల ప్రభుత్వ స్థలం బషీర్ అనే అతను కబ్జా చేస్తున్నాడని వివరించారు. పట్టణ నడిబొడ్డున మున్సిపల్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, మండల అభివృద్ధి అధికారి వారి కార్యాలయం మధ్యలో కబ్జా జరుగుతోందని అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిజాయితీ గురించి డబ్బా కొట్టుకొనే శాసన సభ్యులు నవాజ్‌బాషా అండతోనే కబ్జా జరుగుతోందని ఆరోపించారు. రెవెన్యూ అధికారుల పై ఒత్తిడి తెచ్చి రికార్డులు తారుమారు చేసి కోట్ల రూపాయల విలువైన భూమి కబ్జాకు పాల్పడుతున్నట్లు బషీర్ బహిరంగంగా చెబుతున్నారని వివరించారు. కలెక్టర్ జోక్యం చేసుకుని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైసిపి నాయకులు భూకబ్జాలకు వ్యతిరేకంగా ఉద్యమం ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో టిడిపి నాయకులు భూకబ్జాకు పాల్పడుతున్నారని, అధికారంలోకి రాగానే భూములను కాపాడుతామని, భూకబ్జాలను అరికడతామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఇంకా ఎక్కువగా భూములను కబ్జా చేస్తున్నారని విమర్శించారు. శాసన సభ్యులు సహకారం లేకుండా భూకబ్జా సాధ్యం కాదని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. భూకబ్జా లకు నిరసనగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆరాచక శక్తులను ఎదుర్కొనే ఆయుధం రాజ్యాంగం : ఎస్‌పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఆరాచక శక్తులను ధైర్యంగా ఎదుర్కొనే ఆయుధం మన రాజ్యాంగమని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశాన్ని ఒకే తాటిపై నడిపించిన ఘనత రాజ్యాంగానికే దక్కుతుందని అన్నమయ్య జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్ రాజు తెలిపారు. 73వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అనేది కేవలం గ్రంథం కాదని, 125 కోట్ల భారతీయుల జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనం అని తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించిన నవంబర్ 26ను జ్ఞాపకం చేసుకుని ప్రతి ఏడాదీ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించడం ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు దక్కాయని అన్నారు. అమూల్యమైన రాజ్యాంగం కల్పించిన హక్కులను ఆస్వాదించే ప్రతి ఒక్కరూ బాధ్యతలను గుర్తించి వ్యవహరించాలని నవ సమాజం సమ సమాజం కోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి స్ఫూర్తినివ్వాలని విజ్ఞప్తి చేశారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గుర్తుచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి డాక్టర్ వి బి రాజ్ కమల్, డిఎస్‌పిలు, డిఆర్‌ఐలు, ఆర్ఎస్‌ఐలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **రాయచోటి:** రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయచోటి తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలోని అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.కార్యక్రమంలో పజా స్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈశ్వర్ , ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు పౌర హక్కుల సంఘం నాయకుల రెడ్డయ్య, పోరాట సమితి నాయకులు శంకర్ నాయక్, అన్నమయ్య జిల్లా న్యాయవాదుల సంక్షేమ సమితి అధ్యక్షులు రాజకుమార్‌రాజు పాల్గొన్నారు. **రాయలసీమ జిల్లా ఇన్‌ఛార్జి నాగభూషణం ఆధ్వర్యంలో** డాక్టర్ అంబేద్కర్ పటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమములో జిల్లా డిఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఏ. నాగేశ్వర, ఉపాధ్యక్షులు కె. కిషోర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సి. వీరయ్య, అధికార ప్రతినిధి వి. ప్రసాద్, జల్లా.ప్రచార కార్యదర్శి జల్లా. రెడ్డెప్ప, పట్టణం ఉపాధ్యక్షులు వై.లోకేష్, కార్యదర్శి యస్. న్యామత్, జిల్లా మహిళా అధ్యక్షులు జి.బుజ్జమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లా.పార్వతి పాల్గొన్నారు.

పోలీసులతో ప్రమాణం చేయిస్తున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

లింగ వివక్ష చట్టరీత్యా నేరం : ఎంపిపి

ప్రజాశక్తి-వీరబల్లి

లింగ వివక్ష చట్టరీత్యా నేరమని ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పురుషులకు స్త్రీలు ఏమాత్రమూ తీసిపోరని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళలు సగానికి పైగా ఉద్యోగాలు సంపాదించారన్నారు. మహిళలను చులకనగా చూడ్డం సరైందని కాదని చెప్పారు. ఈనెల 25 నుంచి డిసెంబర్ 23 వరకు లింగ వివక్షత మహోత్సవాలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. లింగ వివక్షతపై స్వయం సహాయక సంఘాలు, మండల సమైక్య స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, లింగ వివక్షత, బాల్య వివాహాలు, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ, గృహహింస పరమైన అంశాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ తులసమ్మ, ఎంపీడీవో మధు సూదన్‌రెడ్డి, ఎంఇఒ గిరి వరదయ్య, విఆర్‌డిఎస్ సురేంద్రరెడ్డి, బిటిఎ పల్లం రామచంద్ర, ఎఎస్‌ఐ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ సూపర్‌వైజర్ తులసమ్మ, ఖాదర్ వలీ, సచివాలయ మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎంపిపి, మండల అధికారులు, విద్యార్థులు

నాడు అతిథి గృహం.. నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా

- శిధిలావస్థకు చేరుకున్నా పట్టని అధికారులు
- వనరులు ఉన్నా అభివృద్ధి శూన్యం
- ఎమ్మెల్యే సొంత మండలంలో ఈ దుస్థితి

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు మండలం అంటేనే రైల్వే పరంగా ఎంతో ప్రాచుర్యం ఉన్న ప్రదేశం, నాడు బ్రిటిష్ కాలంలో నందులూరు, రేణిగుంట మధ్య ఉన్న బహుదా నదిపై రైలు బ్రిడ్జి నిర్మించేందుకు బ్రిటిష్ కాలంలోనే అధికారులు ఉండడానికి ఈ అతిధి భవనాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ జరుగుతున్నటువంటి పనులు పర్యవేక్షిస్తూ వారు ఇక్కడ బస చేసేవారు. వంద సంవత్సరాలు పైబడి చరిత్ర ఉన్న ఈ అతిథిగృహం నేడు కనుమరుగైపోతుంది. శిధిలావస్థకు చేరుకున్నా రోడ్ల భవనాల శాఖ అధికారులు కానీ, మండల నాయకులు కానీ దీనిపై దృష్టి సారించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.1983లో కొండూరు ప్రభావతమ్మ శాసన సభ్యురాలిగా ఎన్నికైనప్పుడు ఈ అతిధి గృహంలో ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేయడం జరిగింది. కానీ ఆ ప్రయత్నాలు మధ్యలోనే ఆగిపోయాయి.1985లో రత్న సభాపతి శాసనసభ్యులుగా ఎన్నికై నందలూరులో పర్యటించిన సమయంలో ఎంతో పాచుర్యం ఉన్న ఈ అతిధి భవనంలో కార్యాలయాలు నిర్మించాల్సిన అవసరం లేదని రోడ్ల భవనాల శాఖ కమిషనర్ నుండి ఉత్తర్వులు తెచ్చి అతిధి భవనాన్ని అలాగే కొనసాగించే విధంగా చేశారు. సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉండి చుట్టూ ప్రహరీ గోడ, ఒక వాచ్ మెన్, ఒక అటెండర్ తో ఈ అతిథి గ ృహం ఎంతో కలకలలాడుతూ ఉండేది. అప్పట్లో ఏదైనా ఒక మీటింగ్ ఏర్పాటు చేయాలంటే నాయకులు ఈ అతిధి భవనంలోనే సమావేశాలు నిర్వహించేవారు. కాలక్రమమైన ఈ అతిథి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో మందు బాబులకు, వ్యభిచారానికి అడ్డగా మారింది. ఇప్పటివరకు రాజంపేట శాసనసభ్యులుగా ఎన్నికైన వారు, నందలూరు మండలానికి బంధుత్వం కలిగిన వారు, కొంతమంది ఈ ప్రాంతానికి చెందినవారు అయినప్పటికీ మండలం అనేది అభివృద్ధికి నోచుకోకపోవడం విశేషం. పుష్కలంగా మంచినీటి వసతి, వనరులు ఉన్నప్పటికీ మండలంలో యువతకు ఎటువంటి ప్రయోజనకరమైన అభివృద్ధి అనేది లేకపోవడం ఆలోచించదగ్గ విషయం. రెండు పర్యాయాలు రాజంపేట శాసనసభ్యులుగా ఉన్న మేడ మల్లికార్జున రెడ్డి సొంత మండలం అయినప్పటికీ ఈ అతిథి గృహం పై ఏనాడు మాట్లాడిన దాఖలాలు లేవు. మండలంలో శు భకార్యాలు, సమావేశాలకు వచ్చిన అతిథులకు వసతులు లేక రాజంపేట, కడప ప్రాంతాల్లో బస ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ అతిథి గృహాన్ని తిరిగి పునర్మిస్తే ప్రజలకు ఎంతో కొంత మేలు జరుగుతుంది. కానీ దీనిపై మాట్లాడేందుకు అటు అధికారపక్షం ఇటు ప్రతిపక్ష నాయకులు కానీ లేకపోవడం, వారికి తోడుగా అధికారులు పట్టించుకోకపోవడం మండల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. దీనిపై ఇప్పటికైనా ఎమ్మెల్యే పునరాలోచించి అతిధి భవనం పై తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరుకున్న రోడ్ల భవనాల శాఖ అతిథి గృహం

గ్రామసభలో మాట్లాడుతున్న ఎపిఒ రమేష్

కూలీలకు వంద రోజులు పనికల్పిస్తాం : ఎపిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎపిఒ రమేష్ అన్నారు. శనివారం ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపుప్రణాళిక ప్రక్రియ అనే కార్యక్రమంపై రాచవేటివారిపల్లి, రెడ్డివారిపల్లి, ముష్టూరు సచివాలయంలో సర్పంచులు సుబ్రమణ్యం, ఎన్.రెడ్డమ్మ, చంద్రాయుడు అధ్యక్షతన గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో ఉపాధి కూలీలకు 100 రోజుల పని దినాలను కల్పించడానికి గ్రామంలో రైతులకు ఉపయోగకరమైన, అవసరమైన పనులను క్షేత్రస్థాయి సిబ్బంది గుర్తించడం జరిగిందన్నారు. వారు గుర్తించిన పనులను గ్రామసభలో వివరించి పంచాయతీ పరిధిలో పనులను ఆమోదించడం జరుగుతున్నాదని తెలిపారు. మామిడి, జీడి మామిడి, బొప్పాయ, సపోటా, జామ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల తోటలకు, మల్లీ, రోజా వంటి పూల తోటలకు ఉపాధి హామీ పథకం ద్వారా సబ్సిడీని అందిస్తున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పంచాయతీ పరిధిలో ఆమోదించిన పనులను మండల అధికారులతో చర్చించి నివేదిక సిద్ధం చేసి జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు ఆమోదించిన పనులను వచ్చే సంవత్సరంలో చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గాయత్రి మారప్ప, ఎర్రమల్లయ్య నాయుడు, లోకేశ్వరి, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని తరలించడం తగదు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వాణిజ్య పన్నుల శాఖను రాయచోటికి తరలించడం తగదని టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజంపేట జిల్లా కేంద్రంగా నూతన కార్యాలయాలు వస్తాయని ప్రజలు భావిస్తే, ఉన్న కార్యాలయాలను రాయచోటికి తరలించి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కార్యాలయాలను తరలించి, రాజంపేట ప్రజానానికి తీవ్ర అన్యాయం చేస్తారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉమ్మడి కడప జిల్లాలోని రాజంపేటకు ప్రాధాన్యత ఇస్తూ ఇక్కడ వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారని.. ఇప్పుడు రాజంపేటలో ఉన్న కార్యాలయాన్ని రాయచోటికి తరలించడం సబబు కాదని అన్నారు. రాయచోటిలో కావాలంటే నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు కానీ రాజంపేటలో ఉన్న కార్యాలయాన్ని తరలించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి ఆలోచనలు మానుకొని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాన్ని రాజంపేటలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

సదస్సును విజయవంతం చేయండి

ప్రజాశక్తి-కలికిరి

రైతుల కోసం ఆధునిక సాంకేతికతలపై గుంటూరులో డిసెంబరు 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు వ్యవసాయ ప్రదర్శన, సదస్సు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, విజయవంతం చేయాలని కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ యం.కె.జ్యోత్స్న తెలిపారు. ఈ సదస్సులో వ్యవసాయ విశ్వవిద్యాలయం వారిచే ఆవిష్కరించబడిన నూతన సాంకేతికల ప్రదర్శన ఉంటుం దన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి రైతులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వినియోగించుకొని నూతన సాంకేతికతలు, ప్రకృతి వ్యవసాయం, సహజ వనరుల పరిరక్షణ, యాజమాన్యం, వ్యవసాయ యాంత్రికరణ, మార్కెట్ ఆధారిత విస్తరణ సేవలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవలసినదిగా కోరారు.

ప్రతిభను వెలికి తీసేందుకే కౌశల్

ప్రజాశక్తి - రాయచోటి

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికే కౌశల్ క్విజ్, పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహిస్తున్నామని డైట్ ప్రిన్సిపాల్ శివభాస్కర్ అన్నారు. శనివారం జిల్లా స్థాయి కౌశల్ పోటీలను డైట్ స్కూల్‌లో ఆయన ప్రారంభించారు. కౌశల్ క్విజ్‌లో జిల్లా స్థాయి ప్రథమ స్థానం నందిని, రేణుక, అంజలి జడ్‌పి హైస్కూల్ దేవపట్ల, ద్వితీయ స్థానం తనూజ, రూప, మణిదీప్ జడ్పీ హైస్కూల్ పాటూరు, తృతీయ స్థానం మనోజ్ కుమార్, యోగనందిని, సన్నిజా జడ్పీ హైస్కూల్ కట్టావారిపల్లి సాధించారు. పోస్టర్ ప్రెజెంటేషన్ లో జిల్లా స్థాయి ప్రథమ స్థానం, రెడ్డి పరిమళ జడ్‌పి హైస్కూల్ బసిని కొండ, ద్వితీయ స్థానం గురుచరణ్ జడ్‌పి హైస్కూల్ గట్టు, తృతీయ స్థానం జడ్‌పి హైస్కూల్ శ్రావ్యశృతి కలికిరి మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల సాధించారు. కార్యక్రమంలో కౌశల్ జిల్లా కో-ఆర్డినేటర్ శివలక్ష్మి, కో-ఆర్డినేటర్ రవీంద్రరెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ ఓబుల్ రెడ్డి, ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు, స్టేట్ కౌశల్ టీం మధుమతి, బాబాఫకృద్దీన్, కౌశల్ జిల్లా టీం ఆంజనేయులు, గైడ్ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

కత్తర్‌లో శ్రీకాంత్‌రెడ్డి సందడి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కత్తార్ దేశంలో ఎంఎల్ఎ శ్రీకాంత్‌రెడ్డి ప్రపంచ ఫుట్ బాల్ పోటీల వీక్షణం కోసం వెళ్లారు. అక్కడ ఎన్‌ఆర్ఐలు, క్రీడాకారులతో సందడి చేశారు. శుక్రవారం సెనెగల్ - కత్తార్ దేశాల మధ్య ఫుట్ బాల్ మ్యాచ్‌ను ఆయన తెలుగు సంఘాల ప్రతినిధులుతో కలసి తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90 వేల మందిపై చిలుకు ఉన్న స్టేడియంలో ఫుట్ బాల్ పోటీలను వీక్షిస్తుండడం సంభ్రమాచార్యాలను కల్గిస్తోందని చెప్పారు. ఎంతో అద్భుతంగా మ్యాచ్‌లు జరగడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. దేశాల మధ్య సత్సంబంధాలు పెంపొందింపచేసేది ఒక క్రీడా స్ఫూర్తి ఒక్కటేనన్నారు.

న్యాయమూర్తులకు సన్మానం

ప్రజాశక్తి - రాయచోటి

జాతీయ న్యాయ దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో న్యాయమూర్తులకు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ రెడ్డన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడాలని పాటుపడాలన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ అనసూయ దేవి, నరసింహారెడ్డి, కృష్ణదేవరాయలు, రియాజ్ ఉద్దీన్, ఎస్.కె హుస్సేన్, ఖాదరబాష, అష్రఫ్‌అలీ, న్యాయమూర్తులు పాల్గొన్నారు.

రేపు ప్రద్యుమ్న పర్యటన

ప్రజాశక్తి - రాయచోటి

ఎన్నికల పరిశీలకులు ప్రద్యుమ్న సోమవారం జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా వ్యవసాయ, వాణిజ్య, మార్కెటింగ్ అధికారి త్యాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా ఎన్నికల పరిశీలనగా ఆయన జిల్లాకు మొదటిసారిగా రానున్నారు.

పిహెచ్‌సిలో జిల్లా మలేరియా అధికారి తనిఖీ

ప్రజాశక్తి- పుల్లంపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక డాక్టర్ మనోజ్ చంద్ర ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ ద్వారా ల్యాబ్‌ను తనిఖీ చేశారు. ల్యాబ్‌లో మలేరియా, ఆర్‌డిటి కిట్స్, డెంగీ వ్యాధి నిర్ధారణ కిట్స్ రక్త పరీక్షలు మొదలైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు గురించి రికార్డులు, రిపోర్టులు పరిశీలించి వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి వ్యాధులు దోమ కాటు వలన ప్రజలు దోమ కాటుకు గురికాకుండా పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకోవడం దోమతెరలు వాడటం, అనుమానిత జ్వర కేసులను గుర్తించి వెంటనే రక్త పరీక్షలు జరిపి నివారణ చికిత్స విధానాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు బాగా పనిచేయాలనిమ తెలిపారు. ప్రతి బుధ, శనివారం రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌కు క్రమం తప్పకుండా పంపాలని తెలిపారు. నివారణ చర్యలలో భాగంగా ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించాలని గ్రామాలలో మురుగునీరు నిల్వ నీరు లేకుండా నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మలేరియా సంబంధిత అధికారి పి.రామసుబ్బారెడ్డి, స్థానిక పిహెచ్‌సి ఆరోగ్య అధికారి రాజా హరోహరమ్మ, సూపర్వైజర్లు మహేష్, శివ, గౌరీ, శ్రీకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసన్నకుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒ బాలాజీ నాయక్

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి

ప్రజాశక్తి-పీలేరు

విద్యార్థుల్లో కనీస అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించాలని పీలేరు మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్ తెలిపారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 10 జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఈ కార్యక్రమం 6, 7, 8 తరగతులను బోధించే ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో పీలేరు, కెవి పల్లి, కలకడ మండలాల్లోని అన్ని ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల తెలుగు, ఇంగ్లీషు ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం కోర్స్ డైరెక్టర్‌గా జి.రంగనాథరెడ్డి వ్యవహరిస్తున్నారు. మూడు సబ్జెక్టులకు సంబంధించి 130 మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. శనివారం తెలుగు, ఇంగ్లీషు ఉపాధ్యాయులకు శిక్షణను అందిం చారు. ఎలిసిడిల ద్వారా వారికి తగిన అవగాహన ఇవ్వడం జరిగింది. విద్యా ర్థులు కనీస అభ్యసనా సామర్థ్యాలను సాధించాలన్నదే ఈ శిక్షణ ముఖ్యో ద్దేశ్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని ,విద్యా నైపుణ్యాలను, మెరుగైన విద్యను అందించేలా ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలియజేశారు. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో చదవడం, రాయడం నేర్చుకోవాలని, భాషా నైపుణ్యాలను వృద్ధిపరచుకోవాలని, మాతృభాషలో మంచి పరిజ్ఞానం ఉంటే మిగిలిన భాషల్లో ప్రావీణ్యత వస్తుందన్నారు. రీసోర్స్ పర్సన్స్‌గా తలుపుల ఉన్నతపాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, ఇంగ్లీషుకు కలికిరి మండలం, మేడికుర్తి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సరస్వతి రీసోంర్స్ పర్సన్‌గా వ్యవహ రించారు. ఈ కార్యక్రములో మూడు మండలాల్లోని ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు మురళీధర్ రాజు, నాగరాజ, అశోక్, మాధవి పాల్గొన్నారు.

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

పుల్లంపేట: ప్రతి ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా చేయాలని తహశీల్దార్ నరసింహ కుమార్ బిఎల్‌ఒలను ఆదేశించారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఒలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి ఎన్నికల బూత్ వారి ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసిన వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎల్‌ఒలు నిర్లక్ష్యం చేయకుండా వారి వారి పరిధిలో గ్రామ వాలంటీర్ల సహకారంతో ప్రతి ఓటరు యొక్క ఆధార్ కార్డుని సేకరించి ఫారం సిక్స్ బి లైన్‌లో పూర్తిచేసి ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలని సూచించారు. ఇది నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టుబద్రులు ఉపాధ్యాయులు తమ ఓటును నమోదు చేసుకున్నారని ఇంకా ఓటరుగా నమోదు చేసుకొని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఓటర్ నమోదును ఆన్‌లైన్‌లో గాని నేరుగా గాని దరఖాస్తులు చేసేందుకు అవకాశం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో బిఎల్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

'అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలి'

ప్రజాశక్తి - రామసముద్రం

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విశ్వేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో శనివారం ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశంలో సభ్యులు అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ శ్రామిక యూనియన్ నాయకులు గుర్రప్ప మాట్లాడుతూ ప్రధానంగా ఎస్సీ, ఎస్టీలకు మండలంలో భూసమస్యలు ఎన్నో ఉన్నాయని చాలా సంవత్సరాలుగా ఎన్నో సమావేశాల్లో ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకపోయిందని తెలిపారు. చెంబకూరు రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 120లో 25 ఎకరాలపైకి 17 మంది ఎస్సీ వర్గానికి చెందిన రైతులు 30 సంవత్సరాలు సాగు అనుభవంలో వున్నా కూడా ఇప్పటి వరకు వారికి పట్టాలు మంజూరు చేయలేదని పేర్కొన్నారు. నారిగారిపల్లి రెవెన్యూలో సర్వే నంబర్ 316/1సిలో బాకా మునిస్వామి పేరుపై రెండు ఎకరాల భూమి పట్టా పొంది ఉన్నాడని అయితే కొందరు వ్యక్తులు కబ్జా చేసుకున్నారని తెలిపారు. మినికి రెవెన్యూలో సర్వే నంబర్ 132/4లో ఒఎస్ నంబర్ 184/2012లో కోర్టు ద్వారా అనుకూల తీర్పు వున్నా సంబంధిత అధికారులు ఆన్లైన్ చేయడానికి నిరాకరిస్తున్నారని తెలిపారు. ఎస్సీలు నివసిస్తున్న గ్రామాల్లో శ్మశానవాటికలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అలాగే గ్రామ కంఠంలో ఇల్లు రిజిస్ట్రేషన్లు చేయించుకోవడానికి సహకరించాలని తెలిపారు. డార్క్ ఏరియా తొలగించి నూతన కరెంట్ సర్వీసులు ప్రజలు పొందేటట్లు చూడాలని తెలిపారు. ఎన్నో సంవత్సరాలగా అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని విన్నవించుకున్నామని అనుకూలంగా లేని చోట కేటాయించారని, ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన రామసముద్రం గ్రామ మధ్యలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు. సమావేశానికి గైహాజరైన మండల అధికారులు తీరుపై నాయకులు మండిపడ్డారు. కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ దళిత రైట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము నారాయణ స్వామి, రామాంజులు, జయరాజ్, మాలమహానాడు అధ్యక్షుడు అంబరీష్, ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు రాజేష్, ఎంపిడిఒ సురేష్ బాబు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం అందజేస్తున్న సిఐ మురళీకృష్ణ

సాయం చేయడంతోనే సంతృప్తి : సిఐ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కిడ్నీ సమస్యతో బాధపడుతున్న గణేష్‌కు సరైన వైద్యం అందించడానికి తన వంతు ఆర్థిక సాయం అందించడమే కాకుండా చికిత్స పొందడానికి అవసరమైన సహాయం చేస్తానని టూ టౌన్ సిఐ మురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం కిడ్నీ సమస్యతో భాదపడుతున్న గణేష్‌కు యువశక్తి వాలంటీర్స్ అసోసియేషన్ వారు అందించిన ఆర్థిక సాయాన్ని ప్రెస్‌క్లబ్‌లో అందజేశారు. మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించిన యువశక్తి వాలంటీర్స్ ఫౌండర్ రెడ్డి గణేష్ బృందం బాధితుడు గణేష్ తల్లిదండ్రులు శోభారాణి, లక్ష్మినారాయణలను నిమ్మనపల్లె మండలం ముష్టూరుకు వెళ్ళి స్వయంగా ఇంటికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించి అండగా వుంటానని భరోసా కల్పించారు. మిట్స్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకుల సహకారంతో రూ.33,362 కలెక్టు చేశారు. కలెక్టు అయిన మొత్తాన్ని బాదితుడు గణేష్ కు మదనపల్లె టూ టౌన్ సిఐ మురళీకృష్ణ చేతుల మీదుగా అందించాలని నిర్ణయించారు. విషయం తెలుసుకున్న సిఐ తన వంతు సాయంగా రూ.5 వేలు అందించారు. తన వంతుగా వేల రూపాయలు అందించడమే కాకుండా వైద్యం కోసం తగినవిధంగా సహాయం చేస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా గణేష్ తల్లిదండ్రులు శోభారాణి, లక్ష్మినారాయణ కృతజ్ఞతలు తెలిపారు. రోజు కూలీలైన తమకు వైద్యం చేయించడానికి తగినంత ఆర్థిక స్థోమత లేని సమయంలో సిఐ, యువశక్తి వాలంటీర్స్ అసోసియేషన్ భరోసా కల్పించడం చాలా సంతోషంగా వుందని ఆనందం వ్యక్తం చేశారు. సిఐ ఇచ్చిన హామితో తమ బిడ్డ మళ్ళీ మామూలు మనిషి అవుతారనే నమ్మకం కలిగిందన్నారు. వినోద్, నాగ, మోక్షిత్, రూపేష్ పాల్గొన్నారు.

సురేష్ నాయుడు మృతి పార్టీకి తీరనిలోటు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి కార్యకర్త చవన సురేష్ నాయుడు మృతి పార్టీకి తీరని లోటుని టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్‌నాజు పేర్కొన్నారు. శనివారం సురేష్ నాయుడు మృతదేహానికి జగన్ మోహన్ రాజు నివాళు లర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకుడు చవన సురేష్ నాయుడు మృతి టిడిపికి తీరని లోటన్నారు. ఒక మంచి కార్యకర్తను ఈ విధంగా కోల్పోవడం బాధాకరమని, సురేష్ నాయుడు మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి కాబట్టి నిష్పక్షపాతంగా పోలీసులు విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట విజయ్ కుమార్ నాయుడు, కొల్లి సాంబశివ నాయుడు, పోతినేని జనార్ధన్, సకినాల బాబు, దేవినేని మనోజ్, మామండూరు హరి, టిడిపి సీనియర్ నాయకులు సుబ్బరాజు, సూర్యనారాయణ రాజు, శేషారెడ్డి, నాగేంద్ర, అమీర్, పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న ట్రస్టు సభ్యులు

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-నందలూరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి అన్న దాన ట్రస్టులో మార్గశిర మాసం మొదటి శనివారం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించినట్లు ట్రస్టు కోశాధికారి చక్రాల రామసుబ్బన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ అరవపల్లి గ్రామానికి చెందిన అలిశెట్టి చిన్నమ్మ ఏడవ వర్ధంతి సందర్భంగా, ఆమె కుమారుడు బాలాజీ శివశంకర్ తో పాటు పలువురు భక్తులు విరాళాలతో ఈ అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి శుక్రవారం, శనివారాలలో ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నామని అన్నారు. త్వరలో భక్తుల సహకారంతో ప్రతిరోజు అన్నదాన ఏర్పాటుకు ట్రస్టు అధ్యక్షులు ఎద్దుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. అన్నదాన ట్రస్ట్‌కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గంటా వాసు దేవయ్య, చక్రాల సాయినాథ్, పెంచలయ్య, వరదయ్య, జిల్లా నలుమూలల తో పాటు, ఇతర రాష్ట్రాల భక్తులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాల్లో తనిఖీ

ప్రజాశక్తి-తంబాలపల్లి

మండలంలోని ఎద్దులవారిపల్లె, గోపిదిన్నె, గ్రామ సచివాలయాలను డిఎల్‌డిఒ లక్ష్మీపతి తనిఖీ చేశారు. ఉద్యోగులు విధి నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు, సేవలు గ్రామ సచివాలయాల ద్వారా నే ప్రజలకు సకాలంలో అందించాలన్నారు. ఈయన వెంట ఎంపిడిఒ ఆనంద్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

గుప్తనిధుల కోసం తవ్విన గుంత

గుప్తనిధుల కోసం తవ్వకాలు

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ నారాయణ రాజు పేట చెత్త సంపద తయారీ కేంద్రం సమీప గ్రామ పొలాలల, గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు, ఆ ప్రాంత రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శనివారం అక్కడి పొలాలలో దాదాపు 5 అడుగుల వెడల్పు, పది అడుగుల లోతుతో పెద్ద గుంత ఏర్పడినట్లు, ఇవి గుప్తనిధుల కోసమే తవ్వకాలు జరిపినట్లు, దీంతోపాటు గత కొద్ది రోజులుగా వేరే ప్రాంత పూజారులు, పొలాలలో పూజలు చేస్తున్నట్లు, ఆ ప్రాంత రైతులు అనుమానం వ్యక్తం చేస్తూ ఆందోళనకు గురవు తున్నారు. ఈ విషయంపై శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు, శనివారం ఉదయం ఓ కానిస్టేబుల్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి వెళ్లినట్లు స్థానిక రైతులు తెలియజేస్తున్నారు. దీనిపై నిజా నిజాలు నిగ్గు తేల్చాల్సిన అవసరం స్థానిక పోలీసులపై ఉందని ఆ ప్రాంత రైతులు ఎదురుచూస్తున్నారు.

పేరు మార్పు

పబ్బుతి ఉపేంధర్ కుమార్ (పాతపేరు), S/o పి.విజయప్రకాష్, డోర్‌నెం. 18/74, బజారువీధి, పుంగనూరు టౌన్ & మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నా పేరు పబ్బుతి ఉపేంద్ర (కొత్తపేరు)గా మార్చబడినది.

చట్టాలపై అవగాహన అవసరం : జడ్జి

ప్రజాశక్తి- రామాపురం

ప్రతి విద్యార్థికీ రాజ్యాంగ చట్టాలపై అవగాహన అవసరమని మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ లక్కిరెడ్డిపల్లి కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కె.శారద అన్నారు. మండలంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో శని వారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడారు. బాలికలకు రాజ్యాంగం కల్పించిన చట్టాలును తెలుసు కోవాలన్నారు. హక్కులతో పాటుగా విధులు కూడా సమానంగా స్వీకరిం చాలన్నారు. విద్యార్థులు అభ్యాసన దశలో చదువుపట్ల మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. మంచి ఫలితాలు సాధించినప్పుడే సమాజంలో తల్లిదండ్రులకు, తాము చదివిన పాఠశాలలకు మంచి గుర్తింపు లభిస్తుం దని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ శ్యామలాదేవి విద్యార్థులకు రాజ్యాంగం విలువలు, చట్టాలు, హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. **వీరబల్లి :** మండల వ్యాప్తంగా భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్‌ఎస్ యూనిట్ -1, ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘురామయ్య, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ రామనారాయణరెడ్డి, భాస్కర్ రామనా రాయణరెడ్డి పాల్గొన్నారు. **గాలివీడు :** రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ పీఠికను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రతిజ్ఞను చదివి వినిపించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ కుందా లక్ష్మి ప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **సుండుపల్లి :** అంబేద్కర్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండి ఈశ్వర్, ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొనాపురం ఓబులేసు, పెద్ద మాదిగపల్లి ఓబులేసు, గువ్వా రామాంజులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. **నందలూరు:** సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని ఇసుకపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు చల్లా సురేంద్ర, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు వేపగుంట డేవిడ్ కల్యాణి రాజు, సమత సైనిక్ దళ్ ఉపా ధ్యక్షుడు జంపయ్య, ప్రధాన కార్యదర్శి చాపల మధుసూదన్ రావు పాల్గొ న్నారు. **కలకడ :** అంబేద్కర్ ఆశయాలను కాపాడాలని జిల్లా సమాచార కార్యవర్గ సభ్యులు విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు ఎన్‌పి.నాగన్న కొని యాడారు. కార్యక్రమంలో మాల మహానాడు ఉపాధ్యక్షులు నటరాజ, మండల కార్యదర్శి రజినీకాంత్, ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప, కోశాధికారి ఓబులేసు పాల్గొన్నారు. **గుర్రంకొండ :** మండలంలోని టి.రాచపలిలో అంబేద్కర్ విగ్రహానికి

రామాపురం : సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి శారద

సిపిఎం జిల్లా నాయకులు రమేష్‌బాబు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గంగులు, దేవి, ధర్మ, నరసింహ పాల్గొ న్నారు. **రామసముద్రం:** మాలమహానాడు అధ్యక్షుడు అంబరీష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శ్రామిక యూనియన్ నాయకులు గుర్రప్ప, గంగప్ప పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** ఎంపిపి నరసింహులు అధ్యక్షతన ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ లీలా మాధవి, తహశీల్దార్ మంజుల, సింగిల్ విండో అధ్యక్షుడు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** మండలం కొత్త బోయినపల్లె యస్‌జె.యస్.యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శారద, సుబ్బారెడ్డి, శేషగిరి, శ్రీలత, లలిత రమణ నాయుడు, షఫీ, ప్రసాద్, చెన్న కేశవులు, రామరాజు పాల్గొన్నారు. **శ్రీ చైతన్య పాఠశాలలో** రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనూష, అకడమిక్ డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇన్‌చార్జి శ్రీనివాసులు, హెచ్‌ఓడి శివ సాయి, శ్రావణి చందన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ములకలచెరువు:** టిడిపి నాయకులు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి మండల కన్వీనర్ సిద్ధా వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రమణ, వెంకటస్వామి, కేశవులు, రామానుజులు, సుధాకర్ నాయుడు, మౌలా, సుదర్శన పాల్గొన్నారు. **కలకడ :**ఆదర్శ పాఠశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మలంగ్ షావలి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. లక్కిరెడ్డిపల్లె : ఏపి మోడల్ ప్రిన్సిపల్ రేఖ, ఎస్.విజేఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సుజాతమ్మ, జమ్రుద్ బేగం, సుమియా, శ్రీకళ, విజయ, మురళి నాయక్ పాల్గొన్నారుస **తంబళ్లపల్లి :** రాజ్యాంగ దినోత్సవాన్ని మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో సర్పంచ్ నీలుఫర్, తహశీల్దార్ కళావతి, ఎంఇఒ త్యాగరాజు పాల్గొన్నారు. **బి కొత్తకోట :** స్థానిక జ్యోతి బస్టాండు కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బాస్ మండల అధ్యక్షులు వెంకటేష్, రామాంజనేయులు, జయ కుమార్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి, అధ్యాపకులు శివపార్వతి దేవి పాల్గొన్నారు. **కలికిరి :** రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డప్పరెడ్డి, అగస్తేశ్వర్, శ్రీనివాసవర్మ, మాలతి, పెద్దన్న, అంజమ్మపాల్గొన్నారు.

రాజంపేట : రాజ్యాగం దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చైతన్య పాఠశాల విద్యార్థులు

రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న అధికారులు

వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

ప్రజాశక్తి-గుర్రంకొండ

వేరుశనగ విత్తన కాయలను మండల ప్రత్యేక ఆహ్వానితులు యోగేంద్ర, జడ్‌పిటిసి సుమ్రిన్ ముక్తి యార్ అలీఖాన్ శనివారం రైతులకు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్రంకొండ మండలానికి 230 క్వింటాళ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఒక్కొక్క బస్తాకు రూ.1545 చెల్లించాలన్నారు. సాగు చేసే రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డ్, బోరు సర్వీస్‌కు సంబంధించిన జిరాక్స్ కాపీలు తీసుకొని వచ్చి ఆర్‌బికెలో ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శివారెడ్డి ఎంపిటిసి, సర్పంచ్‌లు, వ్యవసాయ అధికారి రత్నమ్మ, ఎంపిఇఒలు శిరీష, నమాజ్ పాషా, రైతులు పాల్గొన్నారు.

నేడు వాహనాలకు వేలం

ప్రజాశక్తి - రామసముద్రం

వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను రామసముద్రం పోలీసు స్టేషన్ ఆవరణంలో ఆదివారం ఉదయం 10 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నామని ఎస్ఐ రవీంద్ర బాబు పేర్కొన్నారు. ఏడు ద్విచక్ర వాహనాలు, రెండు నాలుగు చక్రాల వాహనాలను బహిరంగవేలం వేస్తామన్నారు. వేలంపాట పాడుటకు ఆసక్తి గలవారు నిర్ణయించిన ధరలో సగం రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. వేలం పాటలో వాహనాలు దక్కించుకున్న వారు జిఎస్‌టి అదనంగా చెల్లించాలని తెలిపారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-రామాపురం

పిల్లలలో భాషా సామర్థ్యాలను పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణ అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో రెండు రోజులపాటు రామాపురం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, వీరబల్లి మండలాల ఉపాధ్యాయులకు నిర్వహించిన యూనిసెఫ్ లిప్స్ సమగ్ర శిక్షణ తరగతుల ముగింపు సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 6,7,8 తరగతుల విద్యార్థుల కోసం చదవడం, రాయడం నైపుణ్యాలను పెంపొందించడానికి ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. తరగతి గదిలో విద్యార్థి విద్యాసామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థికి బోధించాల్సి ఉంటుందన్నారు. ప్రిన్సిపల్ శ్యామల దేవి మాట్లాడుతూ శిక్షణ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు బాగా ఉపయోగ పడుతాయని చెప్పారు. పాఠశాల విద్యా కమిటీ సభ్యులను ఇందులో భాగస్వాములను చేసి వారి సలహాలతో విద్యార్థులకు మంచి విద్య బోధించడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం డైట్ అధ్యాపకులు రెడ్డయ్య, ఎమ్‌డి రియాజ్, డిఆర్‌పి మనోహర్, ఆంజనేయులు, రవిప్రతాప్, శంకరయ్య, గంగిరెడ్డి, రామోహన్, రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ఆప్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లిలో ఘనంగా ఆమాద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగడి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం స్థానిక టౌన్ బ్యాంకు సర్కిల్ నందు బహుదా వంక వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కన్వీనర్ తిరుమల రెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ కళ్యాణి, మదనపల్లి మహిళా కన్వీనర్ కృష్ణ పూజిత, పార్టీ కో-ఆర్డినేటర్ డిల్లీ బాషా, పట్టణ అధ్యక్షులు కృష్ణప్ప హాజరైయ్యారు. తొలుత పార్టీ పతాకాన్ని ఎగురవేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఆమాద్మీ పార్టీ ఆవిర్భాం దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అవినీతి రహిత పరిపాలన ఆమాద్మీ పార్టీ తోనే సాధ్యమన్నారు. అది ఏళ్ళ క్రితం అరవింద్ క్రేజీవాల్ ఒక్కరితో ప్రారంబమై, నేడు ఢిల్లీ, పంజాబ్‌లతో అధికారంలో ఉండగా త్వరలో గుజరాత్ లోకూడా సత్తా చాటనున్నదన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో పార్టీ సిద్ధాంతాలను గడప గడప కు తీసుకెళ్లి, బలోపేతం చేస్తామని ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి మాట్లాడుతూ డిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆశయాలను స్పూర్తిగా తీసుకొని ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యా, ఆరోగ్యం, వైద్యం, మహిళా సంక్షేమం, ఉచిత కరెంటుతో పాటు సంక్షేమం అభివృద్ధికి పెద్దపీటవేసిన పార్టీ ఆమ్ ఆమాద్మీపార్టీ అన్నారు. నేడు దేశ వ్యాప్తంగా అమాద్మీ పార్టీ ఆరు మురుగుతోందంటే అది కేవలం అరవింద్ కేజ్రీవాల్ తోనే సాధ్యమన్నారు. కృష్ణప్ప మాట్లాడుతూ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్ డిల్లీ లో చేసిన కార్యక్రమాలే ఆమాద్మీపార్టీ అభివ ృద్ధి కి నిదర్శనమని ప్రకటించారు. నేడు చాలా పార్టీలు ప్రజా శ్రేయస్సును విస్మరించి, స్వలాభం కోసం పాటుపడుతూ, అవినీతికి అందలమెక్కయిని విమర్శించారు. ఒక్క ఆమాద్మీపార్టీ తోనే పేద, బడుగు, బలహీన వర్గాల అభివ ృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు మనోహర్, మల్లికార్జున, గజపతి, సిద్ధయ్య, రమేష్, రమణ, మంజునాథ్, మురళితో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కలికిరి

ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కలికిరి మేజర్ పంచాయతీ లోని నల్లారి వారి పల్లి, ఎల్లమ్మ గుడి వీధి, కట్టకింద పాలెం ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని, పరిష్కరిస్తామని హామీ అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే వద్ద పలు సమస్యలను ప్రస్తావించారు. దీనిపై ఆయన అధికారుల వివరణ తీసుకొని త్వరిత గతిన సమస్యలు పరిష్కరించి అర్హులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నూర్జహాన్, జడ్‌పిటిసి పద్మజా లోకవర్ధన్, గుట్టపాలెం సర్పంచ్ వెంకటరెడ్డి, వైఎస్‌ఆర్‌పి మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, నాయకులు హరి, వేంపల్లి బావాజి, మధు రెడ్డి, ఎంపిడిఒ గంగయ్య, పంచాయతీ ఈవో ఉదయ్ కుమార్, సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు స్పందన రద్దు

ప్రజాశక్తి - రాయచోటి

మదనపల్లిలో త్వరలో నిర్వహించబోయే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులందరూ ఏర్పాట్ల విధులలో నిమగ్నమై ఉన్నందున సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించబోయే స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నామని కలెక్టర్ గిరిష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజందరూ గమనించాలని, అనవసర వ్యయ ప్రయాసలకోర్చి స్పందనకు రావొద్దని తెలిపారు.

న్యాయం ముందు అందరూ సమానమే

ప్రజాశక్తి-పీలేరు

న్యాయానికి ఎవరూ అతీతులు కాదని, దాని దృష్టిలో అందరూ సమానమేనని పీలేరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి తెలిపారు. జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో జరిపిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ దేశానికైనా ఒక వ్యవస్థ ఉంటుందని, దాన్ని నడపడానికి న్యాయం, చట్టం కూడా ఉంటాయని చెప్పారు. అవి రాజ్యాంగానికి లోబడే ఉంటుందని, దానికి ఎవరూ అతీతులు కాదని అన్నారు. పేద-ధనిక, కులమత బేధాలను న్యాయం చూడదని అన్నారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలు, మంచి లక్ష్యంతో విద్యను అభ్యసించాలని సూచించారు. విద్య ధనార్జన కోసమని కాకుండా విజ్ఞత, విజ్ఞానం కోసమని భావించాలని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులు పుస్తక పఠనానికే పరిమితం కాకుండా, సామాజిక స్పృహను కూడా అలవరచుకున్నప్పుడే సమాజంలో మీకంటూ ఓ గౌరవం, మర్యాద సాధ్యమౌతుందని పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆకట్టుకునే భాషణ ఇచ్చిన డిగ్రీ విద్యార్థి సమీర్‌ను న్యాయమూర్తి అభినందించి బహుమతి ప్రధానం చేశారు. దానికి ముందు ఆమె ఎన్‌సిసి విద్యార్థులతో ముచ్చటించారు. ఫెరేడ్లలో ధైర్య సాహసాలతో కూడిన ప్రతిభను కనబరుస్తూ, భవిష్యత్తులో దేశ రక్షణ కోసం సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిపి తెనాలి రామసుబ్రమణ్యం, న్యాయవాదులు షౌకత్ అలీ, నాగరాజ, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ అధ్యాపకులు నారాయణ స్వామి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలంలోని జగనన్న లేఔట్లలో మౌలిక వసతులను కల్పించాలని లబ్ధిదారులు అధికారులను కోరారు. ప్రతి శనివారం హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడంతో ఎంపిడిఒ లీలా మాధవి, తహశీల్దార్ సిఆర్ మంజుల, హౌసింగ్ ఎఇ వెంకటరెడ్డి ఇతర అధికారులతో కలిసి దండువారిపల్లి, కొండయ్యగారిపల్లి వద్ద ఉన్న జగనన్న లే అవుట్లను సందర్శించారు. లే అవుట్లలో జరుగుతున్న పక్కా గృహ నిర్మాణ పనులను పరిశీలించారు. పక్కా గృహ లబ్ధిదారులు లేఅవుట్లలో నీటి ట్యాంక్ ఏర్పాటు చేయాలని, అంతర్గత రోడ్డులను వేయాలని, మోల్డింగ్ వేసే సమయంలో కమ్మిని కత్తిరించడానికి విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని కోరారు. ఇసుక, ఇటుక అధిక ధరలకు అమ్ముతున్నారని, వ్యాపారస్తులతో అధికారులు మాట్లాడి ధరలను తగ్గించేల చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని సూచించారు. ప్రస్తుతం దండువారిపల్లి లే అవుట్ లో 70 శాతం పైగా, కొండయ్యగారి పల్లి లేఅవుట్లో మందకోడిగా పనులు జరుగుతున్నాయని అన్నారు. ఇంజనీరింగ్ సహాయకులు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో బిల్లులను నమోదు చేయాలన్నారు. పెండింగ్ ఉన్న బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే విడుదల చేస్తుందని తెలిపారు. లబ్ధిదారుల సమస్యలను గుర్తించి వెంటనే ఇంజనీరింగ్ సహాయకులు పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉషారాణి, విద్యుత్ శాఖ ఎఇ వసంత రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ హరినాథ్ రెడ్డి, పిఆర్ ఇన్‌ఛార్జి ఎఇ వరప్రసాద్, హౌసింగ్ సిబ్బంది అనూష, రవి, ఇంజనీరింగ్ సహాయకులు అశ్విని, హేమ, వీఆర్వోలు రజనీకాంత్, శ్రీనివాసులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరి

సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-గాలివీడు

ఆర్‌బికెలలో అన్ని అన్ని రికార్డులు అందుబాటులో ఉంచి సమయ పాలన పాటించాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. శనివారం మండలంలోని గాలివీడు-1,2,3 సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్‌బికెలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు అందుబాటులో ఉండాలని చెప్పారు. మండలానికి మంజూరు చేసిన 1233 క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలను, యూనియాను రైతులకు అందజేయాలన్నారు. ఈ క్రాప్ ఎంతవరకూ నమోదు చేశారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి రామాంజనేయాచారి, జెడి కార్యాలయం రమేష్‌బాబు, విహెచ్‌ఒలు రెడ్డి మల్లిక, రమణారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

తపాలా శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక జడ్పీ బాలికల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల పాఠశాలలో వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి రూ.25 వేలు, రెండవ బహుమతి రూ.పది వేలు మూడవ బహుమతి రూ.ఐదు వేలు భారతీయ తపాలా శాఖ వారు అందిస్తారని సౌత్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ రెడ్డి భాష పేర్కొన్నారు. విద్యార్థులు తమ మేధాసంపత్తితో రాబోయే కాలంలో భారతదేశంలో వనరులు అభివ ృద్ధి చెందే విధానంలో ఊహించి వ్యాసరచన రాయాలన్నారు. ప్రపంచ దేశాలలో జరుగుతున్న అభివృద్ధి భారతదేశం అభివృద్ధి చెందేందుకు విద్యార్థి దశరించే దేశ ప్రగతి కోసం మంచి పరిజ్ఞానవంతులు కావాలన్నారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సబ్ పోస్ట్ మాస్టర్ శ్రీరాములు, సిబ్బంది హరినాథమూర్తి, ఆంజనేయులు, మోహన్ హెచ్‌ఎంలు జగన్మోహిని వరప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

క్రైం కార్నర్

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి కారు దగ్ధమైన సంఘటన పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. పట్టణంలోని నలంద పాఠశాల వద్ద కెనరా బ్యాంకు ఉద్యోగి ఓబుల్‌రెడ్డికి చెందిన కారు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటల్లో దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది.

భూ తగాదాలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని కొండవాండ్లపల్లికి చెందిన భూ తగాదా విషయంలో ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇందులో శివశంకర్ రెడ్డి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బంధువుల వివరాలే మేరకు.. కొండవాళ్ళపల్లి చెందిన వంగిమల్ల శివ శంకర్ రెడ్డి, పాపులమ్మ, నాగేందర్‌రెడ్డి, చలమారెడ్డి, ఆంజనేయులురెడ్డి భూ తగాదాల కోసం శుక్రవారం రాత్రి ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో శివశంకర్ రెడ్డికి తలకు తీవ గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటీనా ఆయన్ను రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.